ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

గురువారము, ఫిబ్రవరి 16, 2006

**12 వ శా. స. VI స. వాల్యూం -- I నంబరు --2**

శక సంవత్సరము - 1927, మాఘం - 27

## THURSDAY, THE 16th FEBRUARY, 2006

**12 L.A. VI S. VOL-- I No. - 2**

27 **- Magh , 1927 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా.(శ్రీమతి) కుతూహలమ్మ<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీ డి. నరేంద్ర కుమార్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వెంకటేష్<br>శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ ఎం.వి.వి.సత్యానందం<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. తులసీరాం<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి వి. గిరిజా సుందరి |

--------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
( ఆరవ సమావేశము : రెండవరోజు )
గురువారము, ఫిబ్రవరి **16, 2006**
సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

## విషయ సూచిక

1. సభా కార్యక్రమము

    వాయిదా తీర్మానముల గురించి

2. నక్షత్రపుగుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు(అనుబంధము -1)
3. సభా కార్యక్రమము
4. సభా సమక్షములో ఉంచిన పత్రములు
5. సభా సమక్షములో పెట్టిన పత్రము
6. ప్రకటన

    ప్యానల్ స్పీకర్‌ల గురించి

-------

## సభా కార్య క్రమము

### వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER : Adjournment Motions have been received.

1. Adjournment Motion given notice of by Dr.N. Janardhan Reddy Garu and others regarding the problems faced by the ryots due to irregular supply of power and damage to the crops due to low voltage of power is disallowed.
2. Adjournment Motion given notice of by Dr. G. Vijaya Rama Rao Garu and others regarding problems being faced by the ryots due to severe shortage of power causing damage to rabi crop in all Telangana districts is disallowed.
3. Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah Garu and others regarding agitation among the ryots due to low voltage of power and failure of transformers causing irreparable loss to the crops is disallowed.
4. Adjournment Motion given notice of by Sri Chada Ventat Reddy Garu and others regarding dis-satisfaction among the ryots due to frequent power failure and limited power supply is disallowed.
5. Adjournment Motion given notice of by Sri Akbaruddin Owaisi Sahab and others regarding rectification of low voltage of power and 9 hours continuous supply of power to the ryots is disallowed.
6. Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy Garu regarding agitation among the ryots due to irregular supply of power and non implementation of assurance of the Government for 9 hours un-interrupted supply of power to the agriculture sector is disallowed and

7. The last Adjournment Motion given notice of by Sri L. Raja Rao Garu regarding conversion of a minor girl, studying 3rd class in Zilla Parishad High School as jogin at Dharpur Mandal in Ranga Reddy District on 13-02-2006 is also disallowed.

(తెలుగుదేశం, టి.ఆర్.ఎస్., సిపిఐ, సిపిఐ(ఎం) పక్షాలకు చెందిన గౌరవ సభ్యులు విద్యుత్ సమస్య గురించి ప్రస్తావిస్తూ, అంతరాయం కల్గించసాగారు)

MR. SPEAKER : I am appealing to all the Hon'ble Floor Leaders ఈ విషయం గురించి బిఏసిలో చాలా స్పష్టంగా మనం చర్చించుకున్నాము. ఏయే ఇష్యూస్ టేకప్ చేయాలో మీరు అడిగారు. అందులో పవర్ కూడా ఒక ఇష్యూ. కాబట్టి దానిని ఎప్పుడు డిస్కస్ చేయాలి అనే అంశంపై టైమ్ ఫిక్స్ చేసుకుందాము. We have already discussed when to go for a Short Discussion on this. టీ బ్రేక్‌లో ఫ్లోర్ లీడర్స్ అందర్నీ పిలిచి మాట్లాడుతాను. I will invite all the Floor Leaders and fix up the time.

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్) : సార్, ఈ రోజే మంత్రిగారిని స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

మిస్టర్ స్పీకర్ : అవునండీ, I will call you during the tea break and fix up the time. ఎప్పుడు సమయం కేటాయించాలన్న దానిని డిసైడ్ చేద్దాము. I will fix up the time. మీరు ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్స్ చదివి వినిపించాను. వాటిని డిస్అలౌ చేశాను. అయితే పవర్ గురించి, I will call all the Floor Leaders and decide the time.

శ్రీ కె.సుబ్బారాయుడు (నర్సాపురం) : పంటలు ఎండిపోయి రైతులు ఆందోళనతో ఉన్నారు.

మిస్టర్ స్పీకర్ : ఎస్.....ఫ్లోర్ లీడర్స్ అందరినీ ఈ రోజు పిలిచి టైమ్ ఫిక్స్ చేస్తాను.

(ప్రతిపక్ష పార్టీ సభ్యుల నుండి అంతరాయం కొనసాగింపు )

I am not getting into the subject. నేను సబ్జెక్టు యొక్క సీరియస్‌నెస్‌ను దృష్టిలో పెట్టుకుని, ఈ రోజే మీ అందరితో సమావేశమై, I will fix up the time. Now you have to cooperate.

డా.జి. విజయరామారావు (స్టేషన్ ఘనపూర్) : విద్యుచ్ఛక్తి కొరత తీవ్రంగా ఉంది.......

(టిఆర్ఎస్ పార్టీకి చెందిన గౌ.సభ్యుల నుండి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : నేను చెప్పాను కదా ! ఈ విషయం యొక్క ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకుని ఈరోజే మీతో సమావేశమై సమయం నిర్ణయం చేద్దాము. We will fix up the time.

(తెలుగుదేశం, సిపిఐ,సిపిఐ(ఎం) పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం )

శ్రీ కె. సుబ్బారాయుడు : హౌజ్ యొక్క మూడ్‌ను చూడండి సార్.

MR. SPEAKER : Let us not get into the subject. We will fix up the time. There is no problem. Whether you want a Statement or a Short Discussion, we will finalize today itself. I am coming to your rescue only. This issue we will settle it in the tea break and fix up a time. మీ అందరితో మాట్లాడిన తరువాత సమయం నిర్ణయం చేద్దాము. Now, kindly take your seats.

డా.ఎన్. జనార్దన రెడ్డి (నాగర్‌కర్నూల్ ): గవర్నమెంట్‌తో స్టేట్‌మెంట్ ఇప్పించండి. దాని మీద అరగంట చర్చకు అలౌ చేయండి.

మిస్టర్ స్పీకర్ : నేనేమి చెపుతున్నానండీ? Whatever is your demand, whether a Statement by the Government or a Short Discussion, that will be decided in the tea break.

(ప్రతిపక్షాల నుండి అంతరాయం )

We will finalize the time.

శ్రీ నోముల నర్సింహయ్య : మొత్తం పంటలన్నీ ఎండిపోతున్నాయి సార్ ...

మిస్టర్ స్పీకర్ : ఈ సబ్జెక్ట్‌ను ఏ రూపంలో డిస్కస్ చేయాలో, I will call the meeting today itself and fix up the time. Now, kindly take your seats.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

డా.జి. విజయరామారావు : మొన్నటి బిఏసిలో అన్ని పక్షాల వారు ఈ అంశాన్ని లేవనెత్తడం జరిగింది....

MR. SPEAKER : Nobody is disputing that Vijayarama Rao Garu. There is no ambiguity in it. There is no dispute in it.

(అంతరాయం )

The Chair itself has reacted to it. Yes I will call the meeting today itself. Now, please take your seats. That is enough. Yes, Minister for Legislative Affairs.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, మన బడ్జెట్ సమావేశాలు మార్చి 28వ తేదీ వరకు జరుగుతాయి. మనకు అనేకమైన......

(తెలుగుదేశం పార్టీ నుండి అంతరాయం)

ఒక్క క్షణం ఓపిక పట్టండి. నేనేమి మనవి చేస్తున్నాను అంటే, ఇది అత్యంత ప్రధానమైన సమస్యగా ప్రభుత్వం కూడా గుర్తిస్తోంది. చర్చకు మేము వెనకాడటం లేదు. తమరు దయతో, " మిమ్మలందర్నీ పిలిచి మాట్లాడుతా" నన్నారు. ప్రభుత్వం వైపు నుండి ఒక విజ్ఞప్తి చేస్తున్నాను--మమ్మల్ని పిలవవలసిన పని లేదు. మన statutory businessను అంటే ముందుగా క్వశ్చన్ అవర్ తీసుకుని, అది అయిన తరువాత Motion of thanks to the Governor's address మూవ్ చేసిన తరువాత, మీరు ఏ టైమ్‌లో ..ఇవ్వాళ అంటే ఇవ్వాళ, రేపు అంటే రేపు, ఎల్లుండి అంటే ఎల్లుండి ఎప్పుడైనా పరవాలేదు. బహుశా, వారందర్నీ పిలిచి మాట్లాడుతామంటే మాకేమి అభ్యంతరం లేదు. మా వైపు నుండి కూడా ప్రభుత్వం యొక్క సంసిద్ధతను తెలియపరుస్తున్నాను. తమరి ద్వారా సభకు తెలుపుతున్నాను మీరు ఎప్పుడు ఫిక్స్ అప్ చేస్తే అప్పుడు చర్చించడానికి అభ్యంతరం లేదు. ఆ చర్చ ఏ రూపంలో అయినా సరే .......స్టేట్‌మెంట్ చేయమంటారా? అది ఒక పద్ధతి. లేదూ, షార్ట్ డిస్కషన్ అంటారా? అదొక పద్ధతి. కాని పద్ధతి ప్రకారం చేసుకోవలసిన బిజినెస్‌ను పూర్తి చేసుకుందాము. ఇవ్వాళ మొదటి రోజు. కాబట్టి మనం ఈ రకమైన ధోరణితో కాకుండా, ప్రొసీజరల్‌గా let us have the question hour. దాని తరువాత, మోషన్ మూవ్ చేసిన తరువాత, పెద్ద ప్రసంగాలు కూడా టెక్నికల్‌గా అవసరం లేదనుకుంటే, దాని తరువాత మీరు ఎప్పుడు నిర్ణయిస్తే అప్పుడు, మీరు ఆదేశించిన ప్రకారం, ఏ రూపంలో అయినా చర్చించడానికి మేము తయారుగా ఉన్నాము.....

(అంతరాయం )

MR. SPEAKER : Now, the matter is very clear. There is absolutely no ambiguity. I will call the meeting today itself. Now please take your seats.

DR. G. VIJAYARAMA RAO : Since the Government is ready for Discussion, we can take it up. కాబట్టి మీరు ఈ రోజే డిస్కషన్‌కు తీసుకోండి.

MR. SPEAKER : You have made your point. That is enough. ఈరోజే నేను మీటింగ్‌కు పిలుస్తాను. మీరు కూర్చోండి.

డా.జి. విజయరామారావు : సార్, ప్రభుత్వం కూడా సిద్ధంగా ఉంది. కాబట్టి ఈరోజే డిస్‌కషన్‌కు తీసుకోండి.

MR. SPEAKER : Question No.4568 is postponed at the request of the Member.

(ప్రతిపక్ష పార్టీల నుండి అంతరాయం కొనసాగింపు )

డా.జి.విజయరామారావు : సార్, ఈరోజే డిస్‌కషన్‌కు తీసుకోండి...

MR. SPEAKER : This is not a good practice. Today is the first day of the Session. నేను చాలా స్పష్టంగా చెప్పాను. ఈరోజు మీటింగ్ పెడతాను. మనమందరం కూర్చొని ఫైనలైజ్ చేద్దాము. Nothing more than this. Please take your seats now.

ఉ.8.40

డా.జి. విజయరామారావు : సార్, ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

MR. SPEAKER : You are a senior Member. You have to understand that there are certain procedures to be followed.

డా.జి. విజయరామారావు : ఈ అంశంపై అన్ని పక్షాల వాళ్లు అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఇచ్చారు. ఇది చాలా తీవ్రమైన విషయము.....

(డా.ఎన్. జనార్ధన రెడ్డి నుండి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : విజయరామారావుగారూ, జనార్ధనరెడ్డిగారూ ఈ రోజు నేను మీటింగ్ పిలుస్తాను.....

(అంతరాయం )

There is some procedure to be adopted. You know that. కొన్ని పద్ధతులుంటాయి. If you do not want a meeting, I will finalize the time then.

(తెలుగుదేశం పార్టీ నుండి అంతరాయం )

డా.ఎన్. జనార్ధన రెడ్డి : ఈ రోజే సార్ .

MR. SPEAKER : Let me go through it. I will finalize the time. Now, please take your seats.

డా.ఎన్. జనార్ధన రెడ్డి : ఈరోజే తీసుకోండి. రైతులు చాలా ఆందోళనగా ఉన్నారు. అనేక బాధలు పడుతున్నారు.

MR. SPEAKER : You have to listen. Issue యొక్క importanceను దృష్టిలో పెట్టుకొని, now the Government also has come forward. మీరు కూడా విన్నారు. దీంట్లో ambiguity లేదు. సమయం ఎప్పుడు అన్నది క్వశ్చన్ అవర్ అయిన వెంటనే, ఏదయితే మోషన్ మూవ్ చేయాలో, దానిని చేసి, ఆ తరువాత నేను మీటింగ్‌కు పిలుస్తాను. We will sit and finalize. Now please take your seats. There is no confusion. There is no disagreement.

(అంతరాయం )

డా.ఎన్. జనార్దన రెడ్డి: మీటింగ్‌తో పని లేదు సార్, డైరక్టుగా చర్చ స్టార్ట్ చేయించండి.

మిస్టర్ స్పీకర్ : ఇష్యూ యొక్క ఇంపార్టెన్స్ విషయంలో disagreement లేదు. We are only wasting time. Beyond that, there is nothing more to talk.

డా.జి. విజయరామారావు : ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అన్ని పక్షాల వారు బిఏసిలో డిమాండ్ చేశారు.

MR. SPEAKER : I will take it up. Let me go through the question hour. Question No.5126, Minister for Finance & Health, Medical and Family Welfare.

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta) : Speaker Sir, Question No.1....

MR. SPEAKER : First question has been postponed at the request of the Member.

SRI AKBARUDDIN OWAISI : We are also signatories.

MR. SPEAKER : It falls under the ruling party category. They have requested for postponement.

SRI AKBARUDDIN OWAISI : But we were not even informed. Our consent has not been taken. Speaker Sir, poor people are suffering.

MR. SPEAKER : Owaisi Sahab, the question is not withdrawn. It is only postponed. It will come up. Now, please take your seat.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో నాల్గవ తరగతి ఉద్యోగాల ఖాళీలు

ప్రశ్న నెం. 2 (5126 )

సర్వశ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు(నందిగామ) , సిహెచ్.సత్యనారాయణ మూర్తి (పాలకొల్లు), పి. కేశవ్ (ఉరవకొండ), నాగం జనార్దనరెడ్డి (నాగర్‌కర్నూల్ )– గౌ. ఆర్థిక, ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

(అ) ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో నాల్గవ తరగతి ఉద్యోగాల ఖాళీలు ఉన్న విషయం వాస్తవమేనా?

(ఆ) అయితే, ఈ ఖాళీలను భర్తీ చేసేందుకు తీసుకుంటున్న చర్యలేమిటి?

(ఇ)ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో నాల్గవ తరగతి ఉద్యోగులను అవుట్ సోర్సు ద్వారా రిక్రూట్ చేసుకోవాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదా?

**ఆర్థిక, ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ కె.రోశయ్య ):**

(అ) అవునండీ

(ఆ, ఇ) అవుట్‌సోర్సింగ్ సర్వీసుల ద్వారా ఈ ఖాళీలను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవడమవుతున్నది.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు : అధ్యక్షా, రాష్ట్రంలోని పిహెచ్‌సిల్లో నాల్గవ తరగతి ఉద్యోగాల ఖాళీలు ఉన్నాయా అంటే ఉన్నాయని చెప్పారు తప్ప, ఎన్ని అన్నది మంత్రిగారు చెప్పలేదు. అదే విధంగా అవుట్‌సోర్సింగ్ విధానం ద్వారా భర్తీ చేస్తామంటున్నారు. ఈ అవుట్‌సోర్సింగ్ యొక్క విధి విధానాలేమిటి? ఎన్నికల ముందు లక్షలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని హామి ఇచ్చారు. మరి అటువంటప్పుడు ఈ అవుట్‌సోర్సింగ్ విధానం ద్వారా ఎంత మందికి ఉద్యోగాలు ఇస్తున్నారు? రాష్ట్ర ఆర్థిక మంత్రిగారే వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా కూడా ఉన్నారు. చాలా పిహెచ్‌సీలు కరెంటు బిల్లులు, టెలిఫోన్ బిల్లులు కట్టే పరిస్థితి లేక విలువైన మందులన్నీ పాడైపోతున్నాయి. మా కృష్ణా జిల్లా అవనిగడ్డ నియోజకవర్గంలో స్వర్ణగొంది పిహెచ్‌సికి సిబ్బంది శాంక్షన్ అయి 20 నెలలు కావస్తున్నా, ఇంతవరకు ఆ కేంద్రాన్ని పనిచేయించలేదు. నేను మంత్రిగారిని అడిగేదేమిటంటే, ఆనాడు మమ్మల్ని ప్రపంచబ్యాంక్ జీతగాళ్లు అని రకరకాలుగా ఎన్నికల ముందు తూర్పారబట్టి, ఈనాడు మీరు ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయకుండా, అవుట్‌సోర్సింగ్ అని, మరొక విధానమని చెపుతున్నారు. మా జిల్లాకు కేటాయింపుల గురించి, సిబ్బంది ఖాళీల భర్తీ గురించి ఆరు నెలల నుండి కమీషనర్‌ను అడుగుతున్నాము. అనేక పిహెచ్‌సీలు చాలా ఘోరంగా ఉన్నాయి. స్వయంగా ముఖ్యమంత్రిగారే వీటిని చూసి చాలా దారుణంగా ఉన్నాయని అన్నారు. కాబట్టి దీని మీద మంత్రిగారు ఏమి చెపుతారు అని అడుగుతున్నాను.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, గౌరవనీయులైన మిత్రులు వేసిన ప్రశ్నలో ఖాళీలు ఉన్నాయా అని అడిగితే ఉన్నాయని చెప్పాను. ఎన్ని అని ప్రశ్నలో అడిగి ఉంటే, ఆ అంకె కూడా నేను చెప్పి ఉండేవాడిని. దానిని దాచవలసిన అవసరం లేదు.

రాష్ట్రంలో 1570 పిహెచ్‌సిలు ఉంటే, వీటిలో నాల్గవ తరగతి శాంక్షన్డ్ స్ట్రెంథ్ వచ్చి 3095. కాని పనిచేస్తున్న వారు 2757 మంది. 26 మంది కంట్రాక్టు బేసిస్‌లో పనిచేస్తున్నారు. 338 ఖాళీలు అంటే, 26 కూడా కలుపుకుని ఖాళీలు ఉన్నాయి.

అధ్యక్షా, పిహెచ్‌సిల్లోనే కాకుండా, ఉదాహరణకు డైరక్టర్ ఆఫ్ హెల్త్ డిపార్టుమెంట్‌ను తీసుకుంటే, ఇందులో క్యాడర్ స్ట్రెంథ్ 3095 కాగా, 2757 మంది పనిచేస్తున్నారు, 338 ఖాళీలు ఉన్నాయి. వైద్య విధాన పరిషత్‌లో శాంక్షన్డ్ స్ట్రెంథ్ 1775 కాగా, 1625 మంది పనిచేస్తున్నారు, 150 ఖాళీలున్నాయి. డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి 6506 శాంక్షన్డ్ స్ట్రెంథ్ కాగా, 4991 మంది పనిచేస్తున్నారు. 1515 ఖాళీలు ఉన్నాయి.

రాష్ట్రం మొత్తం మీద వైద్య ఆరోగ్య శాఖకు చెందిన నాల్గవ తరగతి సిబ్బంది శాంక్షన్డ్ స్ట్రెంథ్ 11,376 కాగా, అందులో 9373 మంది పనిచేస్తున్నారు. మొత్తం ఖాళీలు 2003.

అధ్యక్షా, ఉమామహేశ్వరరావుగారు ఒక మాట చెప్పారు బడ్జెట్ లేదని. అధ్యక్షా, బడ్జెట్ వివరాలు కూడా చెపుతాను. డైరక్టర్ ఆఫ్ హెల్త్ కింద నాన్ ప్లాన్ కింద 2005-06 సం.లో రూ.510.23 కోట్లు, ప్లాన్ కింద రూ. 199.94 కోట్లు కేటాయించాము. మొత్తం కలిపితే రూ.710.17 కోట్లు. వైద్య విధాన పరిషత్‌కు సంబంధించినంత వరకు నాన్ ప్లాన్ కింద రూ. 147.79 కోట్లు, ప్లాన్ కింద రూ. 43.39 కోట్లు, వెరసి, రూ. 191.18 కోట్లు కేటాయించాము. డైరక్టర్ ఆఫ్ మెడికల్

ఎడ్యుకేషన్‌కు సంబంధించి, నాన్ ప్లాన్ కింద రూ. 336.65 కోట్లు, ప్లాన్ కింద రూ. 64.49 కోట్లు, రెండూ కలిపితే రూ. 401.14 కోట్లు కేటాయించడం జరిగింది. అట్లాగే మెడికల్ అండ్ హెల్త్ డిపార్టుమెంట్‌లోని అన్ని హెడ్సాఫ్ డిపార్టుమెంట్స్ కలిపితే, నాన్ ప్లాన్‌లో రూ.994.67 కోట్లు, ప్లాన్ కింద రూ. 307.82 కోట్లు, మెరసి, రూ. 1302.49 కోట్లు 2005-06 సంవత్సరానికి కేటాయించడం జరిగింది. ఇది సరిపోతుందని గాని, అన్ని అవసరాలు తీర్చే పరిస్థితిలో ఉందని కాని నేను బుకాయించే ప్రయత్నం చేయడం లేదు. మనకు ఉన్న పరిమితులకు లోబడి క్రమ క్రమంగా పెంచేదానికి చర్యలు తీసుకుంటున్నాము. అదే విధంగా వేకన్సీల గురించి అడిగారు. దానిని ఎగ్జామిన్ చేస్తున్నాము. అవుట్‌సోర్సింగ్ ద్వారా చేసే విషయం ప్రాసెస్‌లో ఉంది. త్వరలోనే ఒక నిర్ణయం తీసుకుంటామని నేను మనవి చేస్తున్నాను.

డా.ఎన్. జనార్ధన రెడ్డి : అధ్యక్షా, గతంలో ప్రతి పిహెచ్‌సికు ప్రతి నెల ఎపిఇఆర్‌పి కింద రూ.15 వేలు శానిటేషన్ ఖర్చుల కొరకు ఇచ్చే వారు. ఇప్పుడు దానిని ఇవ్వడం లేదు. కనీసం రూ.200 లు కూడా అందుబాటులో ఉండటం లేదు. ఉస్మానియా, గాంధీ, కె.జి.హెచ్. హాస్పిటల్లో శానిటేషన్ చాలా అధ్వాన పరిస్థితిలో ఉంది. ఒకవైపు నాల్గవ తరగతి సిబ్బందిని రిక్రూట్ చేసుకోవడం లేదు, మరో వైపు అవుట్‌సోర్సింగ్ ద్వారా అయినా బయట వాళ్లతో క్లీన్ చేయించే ప్రయత్నం చేయడం లేదు. ముఖ్యంగా నేను మీతో రిక్వెస్టు చేసేది, గతంలో ఇచ్చిన మాదిరిగా శానిటేషన్ ఖర్చుల కొరకు ప్రతి నెల రాష్ట్ర బడ్జెట్‌లో నుండి రూ.15 వేలు ప్రతి పిహెచ్‌సి అందుబాటులో ఉండే విధంగా ఆ పథకాన్ని పునరుద్ధరించండి. గతంలో ప్రపంచ బ్యాంక్ నుండి ఇచ్చే వాళ్లము. స్వీపర్స్‌కు చెల్లించడానికి గాను కనీసం 500, 1000 రూ.లు అయినా అక్కడి డాక్టర్లకు అందుబాటులో ఉండే విధంగా మీరేమైనా ఏర్పాట్లు చేస్తారా అని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి. కేశవ్ : సార్, మంత్రిగారు స్టాఫ్ ప్యాటన్ గురించి, శాంక్షన్డ్ స్ట్రెంథ్ గురించి, వర్క్ ఫోర్స్ గురించి అన్నీ చెప్పారు. మేము అడుగుతున్నది ఒక్కటే -- ఖాళీలు చాలా ఉన్నాయని చెపుతున్నారు. బహుశా ఆ లెక్కలు ఎప్పుడో 1994 ముందు లెక్కలు అయి ఉండవచ్చు. ఒకవైపు జనాభా పెరిగిపోతున్నది. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పిహెచ్‌సిల్లో డాక్టర్లు, నాల్గవ తరగతి సిబ్బంది ఉండాలి. అయితే ప్రస్తుతం ఎంత మంది జనాభాకు ఒక పిహెచ్‌సి పెడుతున్నారు, ఆ పిహెచ్‌సి ద్వారా ఎంత మందికి ట్రీట్‌మెంట్ చేస్తున్నారు? వాటికి జాతీయ, అంతర్జాతీయ ప్రమాణాలేమైనా ఉన్నాయా లేదా మంత్రిగారు చెప్పాలి.

ఉ.8.50

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, గౌరవనీయులు నాగం జనార్ధన రెడ్డి గారు చెప్పిన మాట నేను వెరిఫై చేస్తాను. వారి సలహా కూడా తీసుకుంటాను. ఇప్పుడు నేను చెప్పిన టోటల్ ఎలొకేషన్లో ఆ ఎమౌంటు కలిసి ఉందా లేదా సెపరేట్‌గా ఉందా కనుక్కొని దానిని సర్దుబాటు చేయడానికి ప్రయత్నం చేస్తాను. గౌరవనీయులు కేశవ్ గారు ఒక మాట చెప్పారు, జనాభా పెరుగుతోంది, దానితో బాటు ఆసుపత్రి అవసరాలు కూడా పెరుగుతాయి, కనుక ఎసెస్ చేశారా అన్న మాట. లేటెస్టుగా మేము ఎసెస్ చేయలేదు. వారు చెప్పారు, 1994 నుంచి ప్యాటరన్ ఉందని. 2004 నుంచి 10 ఏళ్ల కాలంలో ఏ ప్రయత్నం జరగకుండా, పెంచకుండా ఉండి, ఆ మొత్తం ఒక ఏడాది కాలంలో మీరు పెంచారా అంటే న్యాయం కాదు. ఓవరాల్‌గా అది పెరగవలసిన అవసరం ఉంది. వేరే అభిప్రాయం లేదు. డాక్టర్సును రిక్రూట్ చేయాలి. వారికి, అందరికీ తెలుసు. విశ్వప్రయత్నం చేస్తున్నాము. గైనకాలజిస్టులను 250 మందిని రిక్రూట్ చేయాలన్న నిర్ణయం తీసుకుని, రెగ్యులర్‌గా ఇచ్చే పే స్కేలు రూ.13 వేలు కాకుండా అడిషనల్‌గా మరొక రూ.10 వేలు ఇస్తామని అడ్వర్‌టైజ్ చేస్తే, అప్లికేషన్సు చాలా తక్కువ వస్తున్నాయి. అలాగే స్టాఫ్ నర్సులు, నర్సులు. మేము వచ్చేక రెగ్యులర్ బేసిస్ మీద రిక్రూట్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. ప్రైమరీ హెల్త్ సెంటర్సులో, ఏజెన్సీ ఏరియాలలో ఉండే డాక్టర్సును రిక్రూట్ చేయడానికి నార్మల్ కాంట్రాక్టువల్ ఎపాయింట్‌మెంట్సు గతంలో ఉన్న పద్ధతిని కొనసాగిస్తూ, దానికి తోడు అదనంగా గతంలో ఉన్న పద్ధతి కొనసాగిస్తాము. పేస్కేల్సులో రిక్రూట్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఒకటి రెండు సార్లు

గౌరవ ప్రతిపక్ష నాయకులతో కూడా మాట్లాడేను. అనుభవజ్ఞులు జనార్దన రెడ్డి గారితో మాట్లాడేను. ఇప్పుడు కూడా మంచి సలహాలు తీసుకుని, ఆచరణ సాధ్యమైనంతవరకూ మెరుగైన వైద్యాన్ని ప్రజలకు అందించడానికి శత విధాల ప్రయత్నం చేస్తాము. మరల కూడ మాట్లాడతాను.

MR. SPEAKER : Question No.3 (4768) has been postponed at the request of the Member.

## పోలవరం ప్రాజెక్టు పరిధి క్రింద ఆయకట్టు ప్రాంతం

ప్రశ్న నెం.4(4656)

సర్వశ్రీ జి. విజయ రామారావు (స్టేషన్ ఘనపూర్), నాయని నరసింహారెడ్డి (ముషీరాబాద్), టి. హరీష్ రావు(సిద్ధిపేట) – గౌరవనీయులైన భారీ, మధ్య తరహా సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) పోలవరం క్రింద సి.డబ్ల్యు.సి.కి ప్రతిపాదించిన ఆశించిన ఆయకట్టు ప్రాంతం కేవలం 7.20 లక్షల ఎకరాలు మాత్రమే అనే విషయం వాస్తవమేనా? అయితే, ఆ వివరాలేమిటి?

ఆ) కొనసాగుతున్న ఎడమ, కుడి కాలువ పనులు 22 లక్షల ఎకరాల ప్రాంతానికి వర్తింప చేసే అవకాశ మున్నదా? అయితే, ఈ విషయంలో నీటి కేటాయింపుల వివరాలేమిటి?

**భారీ మధ్య తరహా సాగునీటి శాఖ మంత్రి (శ్రీ పి. లక్ష్మయ్య) :**

అ) అవునండీ. గురుత్వాకర్షణ ప్రవాహాన్ననుసరించి అఖండ గోదావరికి ఇరుప్రక్కల ఎడమ, కుడి ప్రధాన కాలువల ద్వారా నాలుగు జిల్లాలు అంటే కృష్ణా, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, విశాఖపట్నం జిల్లాలలో గల అనావృష్టి పీడిత ఎగువ ప్రాంతాలలోని 7.20 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించేందుకు పోలవరం ప్రాజెక్టును ప్రతిపాదించడ మయింది. ఎడమ ప్రధాన కాలువ క్రింద తూర్పు గోదావరి, విశాఖపట్నం జిల్లాలలో 4.00 లక్షల ఎకరాల ఆయకట్టును ప్రతిపాదించడ మయింది. కుడి ప్రధాన కాలువ క్రింద పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాలలో 3.20 లక్షల ఎకరాల ఆయకట్టును ప్రతిపాదించడ మయింది.

ఆ) కొనసాగుతున్న ఎడమ, కుడి కాలువ పనులు గురుత్వాకర్షణ ప్రవాహాన్ననుసరించి అఖండ గోదావరి నదికి ఇరుప్రక్కల ఎడమ, కుడి ప్రధాన కాలువల ద్వారా నాలుగు జిల్లాలు అంటే పశ్చిమ గోదావరి, కృష్ణా, తూర్పు గోదావరి, విశాఖపట్నం జిల్లాలలో గల అనావృష్టి పీడిత ఎగువ ప్రాంతాలలోని 7.20 లక్షల ఎకరాలకు వర్తిస్తాయి. క్రింద పేర్కొన్న విధంగా పోలవరం ప్రాజెక్టు క్రింద నీటి కేటాయింపులు 301.38 టి.ఎం.సి.లు.

1. ఎల్.ఎం.సి. కోసం కావలసిన సాగునీరు – 103.70

2. ఆర్.ఎం.సి. కోసం కావలసిన సాగునీరు – 89.54
3. కృష్ణా డెల్టాకు మళ్లింపు – 84.70 277.94 టి.ఎం.సి.లు
4. స్టీల్ ప్లాంటుకు నీటి సరఫరా, గృహనీటి సరఫరా 23.44 టి.ఎం.సి.లు

-----------------

మొత్తం 301.38 టి.ఎం.సి.లు

-----------------

డా. జి. విజయ రామారావు : స్పీకర్ సర్, నా ప్రశ్న చాలా స్పష్టంగా ఉంది. ఇందులో ప్రతిపాదించిన ఆయకట్టు కేవలం 7.25 లక్షల ఎకరాలు మాత్రమేనా? ప్రతిపాదనలో కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థలకు ప్రతిపాదించి చూపెట్టిన ఆయకట్టు ప్రాంతం 7 లక్షల 20 వేల ఎకరాలు. కాని వాస్తవంగా అక్కడ జరుగుతున్న పని 7 లక్షల 20 వేల ఎకరాలకు ప్రతిపాదించినా 23 లక్షల ఎకరాల ఆయకట్టుకు సరిపోయే సాగునీటిని గోదావరి నది నుంచి తరలించుకుపోయే పెద్ద పెద్ద కాలవలు త్రవ్వుతున్నారు. ‘ బి ’ సమాధానంలో చాలా స్పష్టంగా అడిగేను, 22 లక్షల ఎకరాల ప్రాంతానికి వర్తింపజేసే అవకాశం ఉందా? దానిని గురించి ఉందా లేదా అంటే స్పష్టంగా చెప్పడం లేదు. స్పష్టంగా 23 లక్షల ఎకరాలకు లేదని చెప్పడం లేదు. 23 లక్షల ఎకరాలకు సాగునీటిని ప్రత్యేకంగా నికర జలాలు గోదావరి నుంచి పోలవరం ప్రాజెక్టు ద్వారా కుడి ఎడమ కాలవల ద్వారా తరలించే ప్రయత్నం జరుగుతోంది. చాలా దురదృష్టకరం. టిఆర్ఎస్ పార్టీ సభ్యులు, మా పార్టీ మేము నదీ జలాల గురించి లేవనెత్తి, మేము అడిగిన దాని పైన బురద జల్లుతున్నారు. ప్రభుత్వ వర్గాలు, పార్టీలు ఏం చెబుతున్నాయంటే ప్రభుత్వం చేపట్టే అనేక సాగు నీటి ప్రాజెక్టులకు మేము అడ్డంకి అని, అడ్డం చెబుతున్నామని చెబుతున్నారు. మేము ఎన్నడూ ఏ ప్రాజెక్టుకూ వ్యతిరేకం కాదు. చాలా ముఖ్యమైన సమస్య.

MR. SPEAKER : This is Question Hour. Let us not convert it into a Debate. ప్రశ్న స్పష్టంగా అడగండి.

డా.జి. విజయ రామారావు : చాలా ముఖ్యమైన ప్రాజెక్టు. పోలవరం ప్రాజెక్టు కట్టకూడదని, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, విజయనగరం జిల్లాలకు నీరు ఇవ్వకూడదని, గోదావరి జలాలను వాడకూడదని మేము అనడం లేదు. మా అభ్యంతరమల్లా 7 లక్షల 20 వేల ఎకరాలకు ప్రతిపాదించి, కేంద్ర ప్రభుత్వ సంబంధిత సంస్థల వద్ద అనుమతి కొరకు చూపెట్టిన ఆయకట్టును 3 రెట్లకు సరిపోయే కాల్వలను తవ్వడంలో ఆంతర్యం ఏమిటి? రాత్రికి రాత్రి క్షణాల మీద ఒక జీవో ఇష్యూ చేశారు. ఆ జీవోలో ఒకేమారు 7 లక్షల 20 వేల నుంచి 22 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడానికి ప్రభుత్వం సన్నాహాలు చేసి, జీవో ఇష్యూ చేశారు. తరచుగా క్షామాలకు గురవుతున్న 4 జిల్లాలు అన్నారు. ఏ జిల్లాలు? మెట్ట ప్రాంతాలు తరచుగా క్షామాలకు గురవుతున్నవి కొన్ని ఉన్నాయి, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాలు. సాగునీటి శాతం ఎంత? తూర్పు గోదావరి జిల్లాలో మొత్తం విస్తీర్ణంలో 79 శాతం సాగునీటికి అందుబాటులో ఉంది. అట్లాగే పశ్చిమ గోదావరి జిల్లాలో 89.2 శాతం సాగు భూమి ఉంది. కృష్ణా జిల్లాలో 84 శాతం భూమి సాగుకు అవకాశం ఉంది. తెలంగాణాలో సాగు శాతం చూస్తే ఆదిలాబాదు 22.1 శాతం, మెదక్ 39.3, మహబూబునగరు జిల్లాలో 28 శాతం మాత్రమే సాగు నీరు అందుబాటులోఉంది. ఈ డాటా ప్రకారం చూస్తే తరచుగా క్షామాలకు గురవుతున్న ప్రాంతాలు ఏవి? తెలంగాణా జిల్లాలు తరచుగా క్షామాలకు గురి అవుతున్న వాస్తవం ప్రభుత్వానికి కనిపించడం లేదా? కృష్ణా నదిలో లభ్యం అవుతున్న నికర జలాలు ...

MR. SPEAKER : Now you are converting it into a Debate. That cannot be allowed. This is Question Hour. ఇది ప్రశ్నోత్తరాల సమయం. Let the Minister reply. విజయరామారావు గారూ, ఈ అంశాలు చర్చించడానికి చాలా సమయం ఉంది. ఇది బడ్జెట్ సమావేశం. మీరు స్పెసిఫిక్‌గా ప్రశ్న అడిగితే అడగండి. చాలా సమయం ఉంది .

డా.జి. విజయ రామారావు : ఇప్పుడు తెలంగాణాకు అందుబాటులో ఉన్న నదీ జలాలు కేవలం గోదావరే. గోదావరి నదీ జలాలను వాడుకోడానికి అత్యంత శ్రద్ధ చూపిస్తూ, వేగంగా పోలవరం నిర్మాణం చేపట్టి అందుకు చూపించిన శ్రద్ధ మా ఇచ్చంపల్లి మీద ఎందుకు కనిపించడం లేదు? ప్రాణహిత కేవలం ఒక ప్రాజెక్టు.

MR. SPEAKER : You can take it when your time comes. But this question is very specific. You cannot convert it into a Discussion. స్పెసిఫిక్‌గా అడిగేరు. Let the Minister reply. ఇప్పుడు మీరు అడిగేరు.

డా.జి. విజయ రామారావు : నేను కట్టు కథలు చెబుతున్నానా?

మిస్టర్ స్పీకర్ : నేను ఇప్పుడే చెప్పాను. దీనిపైన జనరలైజ్డ్ డిస్కషను చేయడానికి ఇదే సెషనులో అవకాశం వస్తుంది.
ఉ .9 .00

మీరు అడిగే ప్రశ్న అడిగారు . వారు దానికి సమాధానం ఇవ్వాలి కదా ? వారిని సమాధానం ఇవ్వనివ్వండి . Let him reply.

డా జి . విజయ రామారావు : సార్, గోదావరి నదిలో లభ్యం అయ్యే నికర జలాలకు, వరద జలాలకు తెలంగాణా నోచుకోలేదా ? పోలవరం ప్రాజెక్టును అత్యంత శ్రద్ధతో, వేగంగా పనులు నిర్ణయం చేయడం కోసం ప్రభుత్వం నిర్ణయాలు చేస్తుంది . నిధుల కేటాయింపు జరుగుతుంది . ఇచ్చంపల్లి ప్రాజెక్టు ఎందుకు మూలన పెట్టారు ? దానిపై ప్రభుత్వానికి శ్రద్ధ లేకపోవడమే కారణమా ? అట్లాగే ప్రాణహిత నుండి చేవెళ్ల వరకు గోదావరి జలాలు 120 టిఎంసి తరలించడానికి సర్వే చేసి ప్రాజెక్టు చేపట్టాలని పోలవరం కంటే ముందు గత ప్రభుత్వంలో మంత్రివర్యులకు, ముఖ్యమంత్రిగారికి అనేకమార్లు విన్నవించాము .

MR. SPEAKER : Again, you are diverting. Vijayarama Rao Garu, you are a senior Member. క్వశ్చనవర్‌లో చాలా స్పెసిఫిక్‌గా అడగాలి . జనరల్ డిబేట్ చేయడానికి ప్రయత్నం చేయవద్దు . పోలవరం లెఫ్ట్, రైట్ కెనాల్స్ 7 . 20 లక్షలు కాకుండా 27 లక్షల ఎకరాలకు నీరు తరలిస్తున్నారని అడిగారు . ................

డా జి . విజయ రామారావు : సార్, స్పెసిఫిక్‌గా మాట్లాడాలంటే నేను ఒక్కడినే మాట్లాడుతున్నానా ? మిగతావారంతా బాగా చెబుతున్నారా సార్ ? గత అనేక సమావేశాలలో గమనించారు . నేను మీ సభా సమయం వృధా చేయలేదు .

మిస్టర్ స్పీకర్ : మీరు ప్రశ్నలు అడిగారు . వారు దానికి సమాధానం చెప్పిన తరువాత అనుబంధ ప్రశ్నలు ఉంటే అడగండి . Let the Minister reply. Nothing more than that.

డా . జి . విజయ రామారావు : సార్, నేను నియమావళికి కట్టుబడి ఉన్న సభ్యుడిని . సభా సమయం ఎప్పుడూ వృధా చేయలేదు .

MR. SPEAKER : I know you are very cooperative. Vijayarama Rao Garu, you are very cooperative. Let the Minister reply. After that, any further supplementaries, you will be given one more opportunity. తరువాత అవకాశం మీకు ఇస్తాను .

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, ప్రశ్నలు అడిగినప్పుడు సమాధానం ఇవ్వడానికి ప్రభుత్వం దగ్గర తగిన సమాధానంతో పాటు చిత్తశుద్ధి కూడా ఉందని ప్రస్తావిస్తున్నాను .

MR. SPEAKER : Now, we have to regulate the question hour. Any supplementaries related to the main question may be answered. Other wise, that may be ignored. This is the only way we can save the time of the House. Other wise, there is lot of waste of time.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, ప్రశ్నలు అడిగినపుడు సమాధానం చెప్పడంతోపాటు ప్రభుత్వానికి అవకాశం కూడా ఇస్తే ఆరోపణలు, అసత్యాలపై సమాధానం చెప్పడానికి అవకాశం ఇవ్వాలి . అదికూడా దయచేసి కన్సిడర్ చేయాలని కోరుతున్నాను . అధ్యక్షా, ఈ చట్టసభ ద్వారా ఆరోపణలు, ప్రజలను తప్పుదోవపట్టించే ప్రయత్నం జరుగుతోంది . కాబట్టి సమాధానం ఇవ్వడానికి అవకాశం ఇవ్వండి . I am prepared to answer every point.

డా . జి . విజయ రామారావు : స్పీకర్ సర్, నేను ఆరోపణలు చేయడంలేదు . నేను మాట్లాడిన దాంట్లో ఒక్కటి కూడా ఆరోపణ లేదు .

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, వారు అడిగిన ప్రశ్నలు అన్నింటికీ సమాధానం చెబుతాను . తరచుగా గురయ్యే అనే పదాన్ని మాత్రం వాడి సమాధానంలో ఉన్న ఇతర మాటలను మాత్రం ప్రస్తావించలేదు . టోటల్‌గా అర్థం చేసుకోవాలి గానీ రెండు పదాలను వాడి ఈ జిల్లాలేనా తరచుగా అనావృష్టికి గురయ్యేవి అనడం మంచిది కాదు . నేను చాలా స్పష్టంగా గురుత్వాకర్షణ ప్రభావాన్ని అనుసరించి జిల్లాల్లో ఉన్న అనావృష్టి పీడిత ప్రాంతాలను మండలాలవారీగా చదువుతాను ప్రజలకు, ఇక్కడ వున్న శాసనసభ్యులకు కూడా చదివి వినిపిస్తాను . కడియం, అనపర్తి, కోరుకొండ, సీతానగరం, బిక్కవోలు, రాజమండ్రి, మండపేట, పెద్దాపురం, సామర్లకోట, పత్తిపాడు, గొల్లపోలు, కిర్లంపూడి, శంఖవరం, పిఠాపురం, జగ్గంపేట, రంగంపేట, గాడెపల్లి, తుని, తొండగిరి, పాయకరావుపేట, నక్కపల్లి, ఎస్ . రామవరం, ఎలమంచిలి, అనకాపల్లి, కాకినాడ, పరవాడ, మునగపాక, కొవ్వూరు, పోలవరం, తాళ్లపూడి, నిడదవోలు, గోపాలపురం, భీమవరం, చాగల్లు, తాడేపల్లిగూడెం, నల్లజెర్ల, పెంటపాడు, భీమడోలు, ఉంగుటూరు, ద్వారక, దెందులూరు, పెదవేగి, ఏలూరు, పెదపాడు, కృష్ణాజిల్లాలో బాతులపాడు, ఆఖిరిపల్లి, గన్నవరం, మొదలైనవి అనావృష్టి పీడిత ప్రాంతాలు, ఎగువ ప్రాంతాలు, ఎన్ని మండలాల్లో ఎన్ని ఎకరాలు సాగు అవుతుందనేది ప్రజలు తెలుసుకునే అవకాశం ఇవ్వాలి కదా ? నేను చదివిన దాంట్లో ఎవరైనా శాసనసభ్యులు ఈ మండలాలకు సంబంధించి ఎగువప్రాంతం కాదు, నీరు అక్కరలేదు అంటే చాలు . ఈ కాలువల పరిమాణం 7 లక్షల 20 వేల ఎకరాలకు ఇచ్చే బదులు 22 లక్షల ఎకరాలకు నీరు తీసుకుని పోయే పరిమాణం ఉందని అంటున్నారు . ఇందులో వాస్తవం లేదు .

శ్రీ నాయని నర్సింహా రెడ్డి : మంత్రిగారు చెప్పుకుంటూ వెళితే మాకు అవకాశం ఇవ్వరా ?

మిస్టర్ స్పీకర్ ః వారు పూర్తయిన తరువాత విజయ రామారావుగారికి ఇస్తాను . Minister has made a mention of all the upland Mandals.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య ః నేను పూర్తిగా చెప్పిన తరువాత ఏమనా ఉంటే అడగండి చెబుతాను . 7 లక్షల 20 వేల ఎకరాలతో పాటు డెల్టాకు 80 టిఎంసి నీళ్లు డెవర్ట్ చేయడానికి, విశాఖపట్టణం వరకు రోజుకు 1 టిఎంసి చొప్పున 23 టిఎంసి , 450 గ్రామాలకు త్రాగునీటి అవసరాలకు, విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు తరలించవలసి ఉంది. ఈ ఫ్లడ ఫ్లో వాటర్ తీసుకుపోయే కార్యక్రమం తప్ప మరొకటి కాదు . తెలంగాణా ప్రాంతానికి అనే మాట తెచ్చాయ . కాదని అనడంలేదు . సమాధానం చెప్పాలంటూ జిల్లావారీ కష్టపడి ఏ జిల్లాకు ఎంత శాతం విస్తీర్ణం ఆయకట్టు ఉందో చెప్పారు . గౌరసభ్యులు చెప్పిన వివరాలకు సంబంధించి చెప్పాలంటే జిల్లావారీ ముందు మీ జిల్లాలో గుత్ప, ఆలీసాగర్ ద్వారా నీళ్లు ఇచ్చే ప్రయత్నం చేస్తున్నాము . ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లాలకు సంబంధించి ఫ్లండ్ ఫ్లో, ఎల్లంపల్లి, ఎస్ఆర్ఎస్‌పి ఫేజ్ II లో మైలవరం రిజర్వాయరుకు నీళ్లు వదిలాము . ఖమ్మం జిల్లాలో రెండుపనులు, మహబూబ్ నగర్ జిల్లాలో 8 లక్షల ఎకరాలకు రు 6 వేల కోట్లతో పనులు జరుగుతున్నాయి . చాలా స్పష్టంగా సాంకేతిక పరమైన అంశాలు చర్చించాము . నల్గొండ జిల్లాలో ఎఎంఆర్‌పి క్రింద పనులు చేస్తున్నాము .

MR. SPEAKER : Anything more, we will take it up during the Discussion in Demands. If you want to add anything specific on the question, yes.

శ్రీ నాయని నర్సింహా రెడ్డి ః మంత్రులు స్పెసిఫిక్‌గా చెప్పారు . మంత్రి డీవియేట్ అయి మాట్లాడారు . ఆయనకు అధికారం చేతిలో ఉంది .

DR. G. VIJAYARAMA RAO : Speaker must come to my rescue. You must come to protect me. నేను చాలా స్పష్టంగా అడిగాను .

MR. SPEAKER : Rescue work is also started. You are given the mike.

డా జి . విజయ రామారావు ః స్పీకర్ సర్, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ద్వారా 7 లక్షల 20 వేల ఎకరాల మెట్టప్రాంతాలకు మంత్రిగారు చాలా కష్టపడి అనేక మండలాల పేర్లు చెప్పారు . వారికి సాగునీరు అందించడానికి మేము వ్యతిరేకం కాదు . మీరు 7లక్షల 20 వేల ఎకరాలకు సరిపోయే నీరు ఇంతవరకు తీసుకుని పోతున్నారు . 22 లక్షల ఎకరాలకు సరిపడే నీటిని డ్రాచేసే కాలువలు త్రవ్వుతున్నారు అనేదానికి స్పష్టమైన సమాధానం చెప్పాలని అడిగాను . దానికి సమాధానం రాలేదు.
ఉ.9.10

MR. SPEAKER: How it is pertinent and related?

DR. G. VIJAYARAMA RAO: Sir, it is very pertinent. వరంగల్ జిల్లాలో గోదావరి నది నుంచి నీటిని 5 లక్షల ఎకరాల సాగు కొరకు తీసుకునేందుకు జలాశయం అక్కర లేదు. అక్కడ సహజసిద్ధంగా కనిపించే మడుగు ద్వారా తెచ్చుకోగలుగుతారు. బ్యారేజ్ అక్కర లేదు, జలాశయం అక్కర లేదు, గోదావరి నదికి అడ్డుకట్ట అవసరం లేదు. మరి అదే పోలవరానికి వస్తే, 7.20 లక్ష ల ఎకరాల ఆయకట్టను ప్రతిపాదించారు. అక్కడ ఇప్పటికే 2 ఎత్తిపోతల పథకాలు నడుస్తున్నాయి. పుష్కరం ఎత్తిపోతల పథకం, తాటిపూడి ఎత్తిపోతల పథకం. మరి వాటి ద్వారా 4 లక్షల ఎకరాలకు సరిపడా నీరు అందించేందుకు

ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసారు. 7.20 లక్షల ఎకరాలలో 4 లక్షల ఎకరాలకు నీరు ఇచ్చేందుకు పనులు జరుగుతున్నాయి. మిగాతా 3 లక్షల ఎకరాలలో లక్షన్నర ఎకరాలలో సాగుకు కరెంటు బావులు నడుస్తున్నాయి.

అసలు నీరు ఏ రకంగానూ అందకుండా వున్న భూమి లక్షన్నర ఎకరాలు. మీరు ఇందాక చాలా వివరాలను ఇచ్చారు. మరి కేవలం లక్షన్నర ఎకరాలకు నీరందించేందుకు పోలవరం ప్రాజక్టా ? ఒకవేళ 1.50 లక్షల ఎకరాలకు నీరు అందించడానికి మీరు పోలవరం ప్రాజక్ట్ నిర్మాణం చేయదలచుకుంటే, 9 గిరిజన మండలాలను నీటిలో ముంచుతారా ? లక్షలాది గిరిజనులను, ఆదివాసీలను, గిరిజనేతరులను పోలవరం ప్రాజక్ట్‌లో ముంపుకు గురి చేస్తున్నారు ? ఈ ప్రాజక్ట్ నిర్మాణంలో ప్రభుత్వ ఆంతర్యమేమిటి ? పోలవరం ప్రాజక్ట్ ద్వారా 7 లక్షల ఎకరాలకు నీరందించడమూ కాదు, 300 టి.ఎం.సి.ల నీటిని వినియోగించుకోవడమూ కాదు. గోదావరిలో లభ్యమవుతున్న నికర జలాలకు గండి కొట్టి వాటిని తరలించుకుపోయి .....

( మైకు కట్ చేయబడింది )

MR. SPEAKER: Minister garu, anything more you want to add?

DR. G. VIJAYARAMA RAO: Let me conclude.

MR. SPEAKER: This is not a Debate Vijayarama Rao garu. I need not reiterate what the rules are. మీరు 10 నిమిషాలసేపు ప్రశ్న అడుగుతారు. మినిస్టర్‌గారు లేచి సమాధానం చెబుదామకుంటే మీరు మళ్లీ లేచి అడుగుతానంటారు. There is a lot of repetition. You have made your point clear. మీరు అడిగేది మీరడిగారు, వారు చెప్పేది వారు చెప్పారు.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : సర్, నేను ముందరే చెప్పాను. ఇన్ టోటాలిటీ దీని గురించి డిస్కస్ చేస్తే బాగుంటుంది. ఇంతకు ముందు నేను చెప్పిన జవాబులో రెండు పదాలను గురించి మాట్లాడనని చెప్పాను, మొత్తం ఆన్సర్ చెప్పాను. వారు దేవాదుల గురించి మాట్లాడుతున్నారు. దేవాదుల ప్రాజక్ట్ గురించి నేను చాలా స్పష్టంగా చెబుతాను. అక్కడ 7.20 లక్షల ఎకరాలకు మాత్రమే ఉపయోగపడే ప్రాజక్ట్ అంటూ, ఇక్కడ 5 లక్షల ఎకరాలకు ఉపయోగపడుతున్నా కాని, బ్యారేజ్ కాని, డ్యామ్ కాని నిర్మించబడడం లేదని అన్నారు. అక్కడ ప్రాజక్ట్‌కు ఎంతో పెద్ద డ్యామ్ కడుతున్నారు, ఏదో అన్యాయం చేస్తున్నారని అన్నారు.

నేను నా జవాబులో స్పష్టంగా చెప్పాను. గోదావరి డెల్టాలో 10.57 లక్షల ఎకరాల భూమిలో సాగు చేసే విధంగా, రబీలో వారి హక్కులు ప్రొటెక్ట్ చేసే విధంగా ప్రాజక్ట్‌ను నిర్మించడమనేది ఒక అంశం . ఇక రెండో అంశమేమిటంటే, 7.20 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడం, అదే విధంగా 960 మెగావాట్ల జల విద్యుదుత్పాదన కేంద్రాన్ని నిర్మించడానికి 80 టి.ఎం.సి.ల నీటిని కృష్ణా డెల్టాకు తరలించడానికి, గతంలో అనుకున్నట్లుగా 23.44 టి.ఎం.సి.ల నీటిని ఈ ప్రాజక్ట్ ద్వారా విశాఖపట్నం జిల్లాలోని దాదాపు 450 గ్రామాలకు త్రాగునీటి కోసం, విశాఖపట్నం నగరంలోత్రాగునీటి సరఫరాకు ప్రతిరోజూ ఒక టి.ఎం.సి. నీటిని అందించడానికి, టిస్యూ కల్చర్‌ను డవలప్ చేయడానికి, టూరిజమ్, తద్వారా ఎంప్లాయ్‌మెంట్ ఆపర్ట్యునిటీస్‌ను అందించడదనికి ఉద్దేశించబడిన ప్రాజక్ట్. ఇది బహుళార్థసాధక ప్రాజక్ట్. మరి పోలవరం ప్రాజక్ట్ 7.20 లక్షల ఎకరాల సాగుకు ఉద్దేశించబడింది, దేవాదుల 5 లక్షల ఎకరాలకే కదా, అంత పెద్దగా కట్టారంటే ఎట్లా ?

అధ్యక్షా, వారడిగితే నేను ఇంకా చాలా విషయాలను గురించి వివరంగా చెప్పాలనుకున్నాను కాని వారు అసలు విషయం అడగకుండా ఏవేవో విషయాలను గురించి అడుగుతుంటే నేనేం చెప్పగలను ?

( టి ఆర్ ఎస్ సభ్యులచే తీవ్ర అంతరాయం )

MR. SPEAKER: That is enough. The Minister's reply is very specific. గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు చెప్పే తీర్మానంపై మీరు మాట్లాడవచ్చు, అట్లాగే బడ్జెట్ మీద మాట్లాడే సందర్భంలో మీకు అవకాశం వస్తుంది.

( టి.ఆర్.ఎస్. సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వచ్చారు )

MR. SPEAKER: Please take your seats. You first go to your seats.

( టి.ఆర్.ఎస్. సభ్యులు స్పీకర్ పోడియం వద్ద నుంచి తమ తమ స్థానాలకు వెళ్లారు )

ఇప్పుడు ఆల్‌రెడీ హాఫ్ యాన్ అవర్ అయింది. One question has taken half an hour. Repeatedly you are telling the same thing. ఈ అంశాన్ని గురించి చర్చించడానికి మీకు ఇంకా అవకాశాలున్నాయని మాత్రమే నేను చెప్పాను. This is not closed.

SRI NOMULA NARASIMHAIAH: This Question is House property.

MR. SPEAKER: All the questions are the property of the House. ఒక్క ప్రశ్నను పట్టుకుని హౌజ్ ప్రాపర్టీ అని చెప్పి you can't take the entire time. The House has the responsibility to see that all the Questions are answered.

( డా. జి.విజయరామారావుచే అంతరాయం )

మీరు 3 సార్లు సప్లిమెంటరీలు అడిగారు. They are all only the repetition of same thing. Harishrao garu anything more you want to add?

శ్రీ టి.హరీష్ రావు : సర్, ఈ క్వశ్చన్ చాలా ఇంపార్టెంట్ క్వశ్చన్. దాదాపు 10 రోజుల పాటు పోలవరం ప్రాంతంలో, గిరిజన ప్రాంతాలలో ప్రతి గ్రామం గ్రామం, మండలం మండలం, చూసి వచ్చాను. అక్కడ పరిస్థితులు వేరేగా వున్నాయి, ప్రభుత్వం తప్పుదోవ పట్టిస్తోందా ? కేంద్ర జలవనరుల సంఘానికి ఆమోదం కోసం పంపించినపుడు 7.20 లక్షల ఎకరాల ఆయకట్టు అని మనం ప్రతిపాదనలు పంపించామా లేక 22 లక్షల ఎకరాలకని పంపించామా ? ముఖ్యమంత్రి గారు ఒక వైపున 22 లక్షల ఎకరాలకు నీరందిస్తామని అంటున్నారు. మంత్రిగారు శాసన సభలో చాలా స్పష్టంగా మేము 80 టి.ఎం.సి.ల నీటిని కృష్ణా డెల్టాకు తీసుకువెళతామని అంటున్నారు.

సర్, నేను తమరి ద్వారా ప్రభుత్వాన్ని అడిగేది, మీరు కేంద్ర జనవనరుల సంఘాన్ని అడిగింది 7.20 లక్షల ఎకరాలకు అనుమతినివ్వమని వ్రాసారా, లేక 22 లక్షల ఎకరాల సాగుకు నీరందించేందుకు అనుమతినివ్వమని వ్రాసారా ? మీరు ఎవరిని తప్పుదోవ పట్టిస్తు న్నారు ? మన రాష్ట్ర హైకోర్టునా, లేక రాష్ట్ర శాసన సభనా, లేక తెలంగాణా ప్రజలనా ? మీరు చేస్తున్నది ఎంతవరకూ న్యాయం ? మీరు కేంద్ర జలవనరుల సంఘానికి ఒకటి చెబుతారు, హైకోర్టుకొకటి చెబుతారు. ముఖ్యమంత్రిగారు ఒకటి చెబుతారు, మంత్రిగారు మరొకటి చెబుతారు. అసలు ఇందిరమ్మ రాజ్యమని ప్రభుత్వం పదే పదే చెబతోంది. 2 లక్షల మంది గిరిజనులను ఇందిరాసాగర్‌లో ముంచడమే ప్రభుత్వం చెబుతున్న ఇందిరమ్మ రాజ్యమా ?

MR. SPEAKER: You can't convert this into a Debate. This is Question Hour.

( టి.ఆర్.ఎస్. సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వెళ్లారు )

మీరు ఏమడిగినా మీ స్థానం నుంచే అడగాలి. You are a new Member. This is not the way to behave. మీరు అర్థం చేసుకోవాలి. ప్రతిరోజూ 10 ప్రశ్నలు వస్తూ వుంటాయి. మీరు ఒక ప్రశ్న అడుగుతారు, మినిస్టర్ గారు సమాధానం చెబుతారు. ఇది మామూలుగా వుండే ప్రొసీజర్. You can't get into argument like this.

ఉ.9.20

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్: మీరు ఈ విధంగా ప్రవర్తిస్తే బాగుండదు. మీరు మీ సీట్లలో కూర్చోండి. మీరు మాట్లాడిన తరువాత జవాబు రావద్దా ? ఇది ఏమిటి? అరగంట మాట్లాడారు. రికార్డ్‌లో చూడండి. అన్నీ రిపిటేషన్స్ వస్తున్నాయి. ఇది క్వశ్చన్ అవర్. మీరు మాట్లాడడానికి ఇంకా అవకాశం ఉంది. ఇలా ఆర్గ్యుమెంట్ చేయడం మంచిది కాదు. అందరూ మీ మీ సీట్లకు వెళ్లండి. మీరు మొదలు మీ సీట్లలోకి వెళ్లి కూర్చోండి.

( గౌ. సభ్యులు శ్రీ జి. విజయరామారావు లేచి మాట్లాడసాగారు )

విజయ రామారావుగారూ నా మాట వినండి.

( పోడియం వద్ద ఉన్న గౌరవసభ్యులందరూ తమ తమ స్థానాలకు వెళ్లి కూర్చున్నారు )

నేను చెప్పేదేమంటే, క్వశ్చ న్ అవర్ అన్నప్పుడు 10 ప్రశ్నలు ఉంటాయి. Each and every question is the property of the House. మీరు వేసిన ప్రశ్న తరువాత మిగతా వారికి అవకాశం వస్తుంది. ప్రతీ ప్రశ్నకు కొంచెం సమయం కేటాయించడం జరిగింది. ఆ సమయంలో మాట్లాడితే 10 ప్రశ్నలు రావడానికి వీలుంటుంది. ఈ రోజు నేను ప్రశ్న వేసాను కాబట్టి మొత్తం సమయం నేను తీసుకుంటాను అంటే, మిగతా ప్రశ్నలకు న్యాయం జరగదు. మూడు సార్లు అవకాశం ఇచ్చాను. ప్రశ్నోత్తరాల సమయం స్పెసిఫిక్‌గా ఉండాలి. డిబేట్‌కి పోవాలంటే ఇతర అవకాశాలు ఉన్నాయి. గవర్నర్‌గారి ప్రసంగం మీద, బడ్జట్ ప్రసంగం మీద మాట్లాడడానికి చాలా అవకాశం వస్తుంది. ఇది మొదటి రోజు. స్పెసిఫిక్‌గా ప్రశ్న అడిగారు. మంత్రిగారు జవాబు చెప్పారు. మళ్లీ సప్లిమెంటరీకి అవకాశం ఇచ్చాను. రిపిటీషన్ వస్తుంది. మీరు ఒక చర్చలాగా కన్‌వర్ట్ చేయాలంటే I cannot allow this. If you are not happy with the reply given, you can register your protest. If you want elaborate discussion you have various options. You have to keep this in mind. My duty is to regulate the Members to complete the Agenda. One Member can't take the entire time of the House on only one question. This is not the way. మీరు అక్కడ ప్రశ్న అడిగి పోడియం వద్దకు రావడం ఏమిటి? This is not a good practice. హరీష్‌రావుగారు ప్రశ్న అడిగారు. వారు అడిగిన ప్రశ్నకు మంత్రిగారు జవాబు చెబుతారు. మంత్రిగారిని జవాబు చెప్పనివ్వండి. ముందుగా మంత్రిగారిని జవాబు చెప్పనివ్వండి.

( అంతరాయం )

శ్రీ టి. హ రీష్‌రావు: నేను మాట్లాడడం అవ్వలేదు..

మిస్టర్ స్పీకర్: ఇది ప్రశ్నోత్తరాల సమయం . ఒకటి, రెండు సప్లిమెంటరీస్ అడుగుతారు. నా దగ్గర మెటీరియల్ ఉందని అర్ధగంట అడగడం కాదు. Question Hour is not meant for delivering speeches. You have to be specific.

(అంతరాయం )

ఇంకా సబ్జెక్ట్ ముఖ్యమని అనుకుంటే ఇంకా చర్చించుకోవాలని అంటే మీకు ఆప్షన్ ఉంది. You come to me. I will tell you. మినిస్టర్‌గారి సమాధానం వినండి. వారు సమాధానం చెబుతున్నారు. మీరు వినాలి. ప్రశ్న అడిగిన తరువాత జవాబు వినాలి. అడిగినదే అడిగితే ఎలా?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: గౌరవ శాసనసభ్యులు హరీష్‌రావుగారు మూడు విషయాల మీద ప్రశ్నలు అడిగారు. నేను విని అర్థం చేసుకున్న మేరకు మూడు విషయాలు వారు అడిగారు. మూడింటికి సమాధానాలు ఇస్తాను. నాకు సమయం ఇవ్వాలి. ఎందుకంటే, సమాచారం వన్ సైడ్‌గా ఉండకుండా ఉండడానికి నాకు అవకాశం ఇవ్వాలి. మొదటి ఉప ప్రశ్న సి.డబ్ల్యు.సి రిపోర్ట్‌లో ఏమి వ్రాశారని అన్నారు. ప్రభుత్వం 7.29 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడం, 80 టియంసిల నీరు కృష్ణా డెల్టాకి ప్రత్యామ్నాయంగా ఆదుకోవడానికిగాను అంటే, తద్వారా నాగార్జునసాగర్, ఇటు నల్గొండ, మహబూబ్‌నగర్, రాయలసీమ జిల్లాలకు అవసరం కోసం 80 టియంసి నీటిని కృష్ణా డెల్టాకి ఇవ్వడానికి ప్రతిపాదించడం జరిగింది. 23 టియంసి నీటిని త్రాగునీటి అవకాశం కోసం విశాఖపట్టణానికి ఇవ్వడానికి సిడబ్ల్యుసి రిపోర్ట్‌లో ప్రతిపాదించడం జరిగింది. రెండవ ప్రశ్న, ప్రభుత్వం పక్క త్రోవ పట్టిస్తోందన్నారు. త్రోవ ఎక్కడుందోఅని మేము ప్రయత్నం చేస్తూంటే వారు పక్క త్రోవ అంటే ఎలా? వారు చెప్పిన ప్రశ్నలకు సమాధానం వినకుండానే ఈ విధంగా మాట్లాడుతూ ఉంటే ఎలా? ప్రభుత్వానికి పక్క దోవ పట్టించే ఉద్ధేశ్యం ఎన్నడూ లేదు. ఇకముందు లేదు. అటువంటి ఆలోచన వారికి ఉంటే దానిని విరమించుకోమనండి. ఇందిరమ్మ రాజ గిరిజనుల ముంపు గురించి అన్నారు. ఇందిరమ్మ రాజ్యం గురించి, ఇందిరమ్మ పథకం గురించి మాట్లాడాలంటే 45 నిమిషాలు ఇవ్వండి. గిరిజనుల గురించి మాట్లాడాలంటే అర్థ గంట ఇవ్వండి. గిరిజనుల, దళితుల, వెనకబడిన వర్గాల గురించి కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో వీరంతా గౌరవంగా, గర్వపడే విధంగా వారి కాళ్ల మీద వారు నిలబడే విధంగా 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమంతోబాటు, గరీబీ హఠావో, బ్యాంకుల జాతీయకరణ మొదలైనవన్నీ తీసుకోవడం జరిగింది. ఈ రోజు వారు వచ్చి మాట్లాడడం కాదు...

( అంతరాయం )

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్ ) : మంత్రిగారు చాలా గంభీరంగా చెప్పిన విషయాలకు సంబంధించి ఒక్క విషయం స్పష్టంగా చెప్పదలచుకున్నాను. వారి సమాధానంలో 7.20 లక్షల ఎకరాలకి మొత్తం 11.20 లక్షల ఎకరాలకు సంబంధించి డిజైన్ చేసినట్లుంది. వారు చెప్పింది ఏమిటంటే, ఇక్కడ గోదావరి డెల్టా సాగు, అటు నాగార్జునసాగర్‌అని చెబుతున్నారు. మేము మా సి.పి.ఐ.యం., పార్టీగా స్పష్టంగా కొన్ని విషయాలను ప్రభుత్వం ముందు ఉంచడం జరుగుతుంది. వీరు సి.డబ్ల్యు.సి.,తో ఏవైతో ప్రతిపాదనలు ఉన్నాయో వాటికి క్లియరెన్స్ ఇచ్చిందో దానికి అనుకూలంగా మాత్రమే పని చేస్తున్నారా, ఈ క్లియరెన్స్ వచ్చి ందా, రాలేదా? ఇక్కడ ముంపుకి గురవుతున్న అందరి లాభాలకి సంబంధించి పోలవరం నీరు ఉపయోగపడుతుందా, లేదా? ముంపుకు గురైయ్యేది ఒక్కరు, నాశనం అయ్యేది ఒక్కరు. నాశనం అయినవారికి ఏమీ లాభం లేకుండా ఉంది. దీనికి ప్రత్యామ్నాయం ఏమిటనేది వివరంగా చెప్పడం జరిగింది. వారు చెప్పిన సమాధానంలో చివరగా, 301.38 టియంసి నీరు నిలువ సామర్ధ్యం అంటున్నారు. 11లక్షల ఎకరాలకు 301 టియంసిఅని అంటే ఇది ఎలా ఉందంటే, ముక్కు ఎక్కడ ఉందంటే తల చుట్టూ తిప్పి చెప్పినట్లుగా ఉంది వారు చెప్పింది. 11 లక్షల ఎకరాలు, 301 టియంసి నీరు అంటున్నారు. మా పార్టీ తరఫున స్పష్టంగా అడిగేదేమంటే, అనేక రకాల దళితులు, ఇతర పేదలు ముంపుకి గురవుతున్నారు. వీరనుకునే లక్ష్యం కోసం డిజైన్‌కి సంబంధించి ప్రత్యామ్నాయం పరిశీలించమనండి. ప్రాజెక్టులకి సంబంధించి వ్యతిరేకంగా కాకుండా ముంపుకు గురైన వారికి అన్యాయం జరుగుతుంది. గతంలో మేము ముంపుకు సంబంధించి ఒక మాట చెప్పదలచుకున్నాము. గోదావరి, కృష్ణా జలాలకు సంబంధించి సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజ్ ఎందుకు నిర్మించారు, ప్రాజెక్ట్ ఎందుకు కట్టలేదు. నష్టం చాలా తక్కువ ఉండాలి, లాభం ఎక్కువ ఉండాలని నీరు అందించారు. మా పార్టీ తరఫున ఈ ప్రకటన అందించాము. ప్రభుత్వాన్ని పరిశీలించమంటున్నాము. ఈ విషయాలను పరిశీలించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందా, లేదా ? ప్రత్యామ్నాయ విషయాలను పరిశీలించిన తరువాత ప్రభుత్వ నిపుణులతో కమిటి వేసి ఈ కార్యక్రమం చేపట్టడానికి సిద్ధంగా ఉందా, లేదా? వారు చెప్పేది 11 లక్షల ఎకరాలు, చేసేది

31 లక్షల ఎకరాలు . సుప్రీం కోర్ట్ చెప్పిన దానికి, కేంద్ర జల సంఘం చెప్పిన విషయాలకి, పర్యావరణానికి సంబంధించి ఉన్న అంశాలు విరుద్ధంగా ఉంది. నోటితో మాట్లాడి నొసటితో వెక్కిరించినట్లు ఉంది. ఈ విషయంలో ప్రభుత్వ వైఖరిని చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల)ః గౌరవ మంత్రిగారు ఇచ్చిన సమాధానం ఆధారంగా ఉప ప్రశ్న వేస్తున్నాము. వారు ముందు 7.25 లక్షల ఎకరాలకు ఆమోదం పొంది సిడబ్లుసి., అనుమతికి పంపించాము, తయారు చేస్తున్నామని అన్నారు. గోదావరి నది సజీవ నది దానిలో చాలా పెద్ద ఎత్తున నీటి లభ్యం ఉంది. ప్రతీ చుక్క నీరు కూడా ఉపయోగించుకునే శక్తి లేదని వ్యక్తం చేసినా, సాధ్యమైన ఎక్కువ నీటిని ఆంధ్రప్రదేశ్ మొత్తానికి రాయలసీమ నుండి ఇక్కడి వరకు కృష్ణా ప్రాంతాలకు గోదావరి జలాలను మళ్లించడానికి కృష్ణా జలాలను రాయలసీమకి మళ్లించడం, వరద జలాలను ఉపయోగించుకునే ప్రాక్టికల్ హక్కు వాస్తవానికి మన రాష్ట్రానికి ఉంది. దాని గురించి మా పార్టీకి ఎటువంటి అభ్యంతరం లేదు. కావాలని కోరుతున్నాము.

ఉ.9.30

మంత్రి గారు, ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని దృష్టిలో పెట్టుకొని చూస్తే ఇరవైమూడున్నర లక్షలఎకరాలు సాగులోకి రావడం మంచిదే. వరదజలాలని చెప్పవచ్చు కదా? గిరిజన ప్రాంతాలు ముంపుకి గురి కాకుండా, గిరిజన ప్రజలు ముంపుకి గురి కాకుండా, ఎత్తి పోతల ద్వారాగానీ మరో విధంగా గానో పరిశీలించి, అఖిల పక్ష సమావేశంలో నిర్ణయించి, గోదావరి జలాలను సద్వినియోగం చేసుకోడానికి ప్రభుత్వం ప్రణాళిక వేసుకోవచ్చు అని తెలియజేస్తున్నాను. మూడు వందల టి.ఎమ్.సి. నిర్ణయించినట్లు సెంట్రల్ వాటర్ కమీషన్ వారికి తెలియదు. ఈ విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం వల్ల అటు 'బచావత్ ట్రిబ్యూనల్' ప్రకారం ఎగువ రాష్ట్రాలకు వాటా ఉంటుందని ప్రభుత్వానికి తెలియదా? తెలిస్తే దాని గురించి ఏమి చెపుతారు. గోదావరి జలాల వినియోగంపై మీరు ఎక్కువగా శ్రద్ధ చూపించారు. పోలవరంలో ఒక కిలోమీటరు వెడల్పు కాలువలు త్రవ్వుతున్నారు. ఇంత పెద్ద ఎత్తున కాలువలు త్రవ్వుతున్నారంటే నాకే చూసి రావాలనిపించింది. ఇంత వెడల్పుగా త్రవ్వుతుంటే ఎంత పెద్దఎత్తునో వరద నీటిని లాక్కోవచ్చు. కానీ ఈ విషయంలో ప్రజల సమైక్యత, సమగ్రతలపై అనుమానాలకు ఆస్కారం లేకుండా ప్రభుత్వం సమగ్రమైన నిర్ణయానికి ఎందుకు రాదు. ఎందుకని ఆ ప్రయత్నం చేయడం లేదు. ప్రభుత్వం ఎందుకు ఒంటెద్దు పోకడలకు పోతోంది. తెలంగాణా ప్రాంతంలో ప్రాణహిత, గోదవరి నదులను అనుసంధానం చేసి, నీటిని ఆదా చేసి ఉత్తర తెలంగాణా, దక్షణ తెలంగాణా, మొత్తం తెలంగాణా ప్రాంతానికి గోదావరి నికర జలాలను ఉపయోగించే అవకాశం ఉంది. ఆ తరువాత నికర జలాలు కావచ్చు, లేక క్రింద ప్రాంతానికి వస్తే, అవి వరద జలాలు కావచ్చు, ఏదేమైనా, గోదావరి జలాల సమస్యపైన పోలవరం ప్రాజెక్టు నిర్మాణం చేయడం వల్ల, దాని పైనే సర్వం సహా కేంద్రీకరించి పనిచేయడం వల్ల ముంపుకు గురయ్యే ప్రజల పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. తెలంగాణా ప్రజల్లో అనుమానాలు ఉన్నాయి. అందుకోసం, పోలవరం ప్రాజక్టు కావాల్సిందే, దేవాదుల ప్రాజెక్టు కావాల్సిందే. అలాగే ప్రాణహిత ప్రాజెక్టూ కావాల్సిందే. వీటన్నిటిపై మీరు అఖిల పక్ష సమావేశాన్ని పిలిపించి, ఇంజనీర్లతో చర్చించి సమగ్ర ప్రణాళికను చేయాలని కోరుతున్నాను.

శ్రీ చాడా వెంకట రెడ్డి (ఇందుర్తి) :- అధ్యక్షా, గోదావరి జలాలు మన రాష్ట్రంలో పుష్కలంగా ఉన్నాయి. ఈ జలాలను తెలంగాణా ప్రాంతానికి వినియోగించుకోకుండా, పోలవరం ప్రాజెక్టుకే ప్రాధాన్యతను ఇచ్చి నిర్మాణం చేస్తున్నామన్న భావం తెలంగాణా ప్రజల్లో అనుమానాలకు తావు ఇస్తున్న పరిస్థితి ఉంది. ప్రధానంగా పోలవరం మిగులు జలాలపై నిర్మిస్తున్నందుకు తెలంగాణా ప్రజలు వ్యతిరేకం కాదు. ఐతే, ప్రాణహిత, చేవెళ్ల, ఇచ్చం పల్లి తదితరాలకు సంబంధించి, ప్రాధాన్యత ఇవ్వడం లేదన్న అనుమానం ఉంది. 7లక్షల 20వేల ఎకరాలకు నీరు పారడానికి తీసుకు వస్తామని, 22 లక్షల వరకు పారేందుకు తీసుకువస్తామని అంటున్నారు. ఇది నిజమా, కాదా చెప్పాలి. మిగతా అన్ని ప్రాంతాలకు తీసుకువెళతామని మంత్రిగారు చెప్పారు. దీని

విషయంలో క్లారిటీతో సమాధానం రావాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. వీలైనంతవరకు ముంపుకు గురయ్యే గిరిజన ప్రాంతాలు, ముంపు తగ్గించడానికి వీలైనంత వరకు చర్యలు తీసుకోవాలి. డ్యామ్స్, రిజర్వాయర్స్‌ని నిర్మించడం వల్లనూ నిపుణులతో లోతుగా అధ్యయనం చేయించడం వల్ల లాభం ఉంటుందని నేను అనుకొంటున్నాను. ఆ విధంగా చేయాలని కోరుతున్నాను.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి :- అధ్యక్షా, పోలవరం ప్రాజెక్టు కట్టడం వల్ల దాదాపు మూడు వందల గిరిజన గ్రామాలు ముంపుకు గురౌతూ, రెండు లక్షల మంది నిర్వాసితులౌతున్నారు. షెడ్యూల్‌లోని, చాప్టర్ 5,6 ప్రకారం ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా పర్మిషన్ తీసుకొన్నారా? డిజైన్స్ విషయంలో సి.డబ్ల్యు.సి. పర్మిషన్ తీసుకొన్నారా? పర్యావరణ విషయంలో అటవీ శాఖ అనుమతి తీసుకొన్నారా? దాదాపు 3లక్షల267 హెక్టార్ల భూమి మునిగి పోతోంది. దీనికి పర్మిషన్ తీసుకొన్నారా? గిరిజన సంక్షేమ శాఖ పర్మిషన్ తీసుకొన్నారా? గిరిజన శాఖ ఢిల్లీ వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ 'ఆంధ్రజ్యోతి పత్రిక'లో పెద్ద హెడ్డింగ్స్‌తోటక న్యూస్ ఐటమ్ వచ్చింది. కేంద్ర ప్రభుత్వ బోర్డ్ ఆఫ్ వెల్ఫేర్ గిరిజనులతో మీటింగ్ పెట్టి పర్మిషన్ తీసుకొన్నారా? ఈ పర్మిషన్స్ లేకుండా మీరు కట్టేస్తున్నారు. ఇచ్చంపల్లి, ప్రాణహితలకు పర్మిషన్ లేదంటున్నారు. ఈ తెలంగాణా ప్రాజెక్టుల...........

(అంతరాయం)

(మైక్ కట్ చేయబడింది.)

శ్రీ పొన్నాల లక్ష్మయ్య :- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు నోముల నర్సింహయ్య గారు మూడు విషయాలపై అడిగారు. సి.డబ్ల్యు.సి. ప్రతిపాదనలకు అనుగుణంగానే ఈ పథకాన్ని చేపడుతున్నారా అని అడిగారు. దానికి ఔనండి. సి.డబ్ల్యు.సి. పంపించిన ప్రతిపాదనల మేరకే పనులు జరుగుతున్నాయి. అలాగే దానికి అనుగుణంగానే ఈ 301 టి.ఎమ్.సి.లు. ఏవైనా అపోహలు ఉంటే వాటిని తొలగించడానికే ఈ క్లారిఫికేషన్స్ ఇస్తున్నాను. ఇందులో 84.7 టి.ఎమ్.సి.లు కృష్ణా, డెల్టా సరఫరా కోసం, 23.44టి.ఎమ్.సి.లు విశాఖపట్టణం వరకు త్రాగునీటి అవసరాల కోసం, ఇక మిగతా 190 టి.ఎమ్.సి.లు అనుకొంటాను సాగునీటి కోసం కేటాయించాలని నిర్ధేశించబడింది. 300 టి.ఎమ్.సి.లు సాగునీటి అవసరాలకు కాదని, అందులో 80 టి.ఎమ్.సి.ల నీరు కృష్ణా, డెల్టాకని ప్రత్యేకంగా గుర్తుంచుకోవాలని చెపుతున్నాను.

ముంపు, ప్రత్యామ్నా యం ఏమిటని ప్రశ్నలు అడిగారు. అఖిల పక్ష సమావేశంలోనూ, అంతకు ముందు కొంత మంది నిపుణులు కూడా లేవనెత్తిన అంశాలపై గతంలోనే 'నిపుణుల కమిటి' వేయడం జరిగింది. దాని నివేదిక ఆధారంగా ఈ ప్రత్యామ్న్యాయ ప్రతిపాదనలపై అధ్యయనం చేసిన తరువాత తుది నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ కమిటి ఇప్పుడు ఇచ్చిన నివేదికే కాకుండా, ఈ కమిటిలో దేశంలోనే ఉత్తమ ప్రావీణ్యం కలిగిన, నిష్ణాతులైన, అనుభవం కలిగిన వారిని పెట్టామని వేరే చెప్పక్కరలేదు. 1980వ సంవత్సరంలోనే గోదావరి వాటర్ డిస్ప్యూట్ ట్రిబ్యునల్ అవార్డు ఇచ్చే ముందు మూడు రాష్ట్రాల ఒప్పందం మేరకు సెంట్రల్ వాటర్ కమీషన్ అనుమతి మేరకు, కేంద్ర ప్రభుత్వం యొక్క అనుమతితో సహా, గోదావరి వాటర్ ట్రిబ్యునల్ ఇచ్చిన నిర్ణయం , ఆ నిర్ణయం ఇచ్చే ముందు అన్ని రాష్ట్రాలు చెప్పిన ముంపు, హైడ్రోలజీ వంటి వాటికి సంబంధించిన అంశాలపై అధ్యయనం చేసి, ఆనాడు ఒప్పుకొన్న మేరుకు, ఈ ప్రతిపాదనలు కార్యరూపం దాలుస్తున్నాయి. నిపుణల కమిటి చెప్పిన ప్రత్యామ్న్యాయాల మేరకు కార్యక్రమాలు రూపొందించడం జరిగిందని తెలియజేసుకొంటున్నాను. అయినప్పటికీ, కూడా మళ్లీ ప్రభుత్వం కూడా మరో నిపుణుల కమిటిని వేసింది. ఈ విషయాలు అఖిలపక్షం సమావేశంలో కూడా చర్చించాము. మళ్లీ కమిటి వేయమని అడిగే ప్రస్తావనరావాల్సిన అవసరం లేదని తెలియజేస్తున్నాను. వరద నీరు విషయం రాజేశ్వరరావు గారు అడిగారు. 301 టి.ఎమ్.సి.ల గురించి ఇంతకు ముందు వివరించాను. దాంట్లోనే రాజేశ్వరరావుగారు అడిగిన ప్రశ్నకు సమాధానం ఉంది. ఇది వరద నీరు కాదు. నికర జలాలు, గోదావరి నదిలో ఇవ్వబడ్డ నీటి వినియోగం పూర్తిగా చేయలేని

పరిస్థితిలో ఇప్పుడు ఉన్న ప్రాజెక్టులు, ఇప్పుడు తలపెట్టే ప్రాజెక్టులు 160 టి.ఎమ్.సి.లతోబాటు ఇచ్చం పల్లితో కేటాయించిన నీటితోబాటు పూర్తి నీటిని వాడడుకొనే దశలో లేనే లేము.
ఉ.9.40

Subject to correction, I don't have details project-wise. That paper ws given in All Party Meeting. If they want I will get it and circulate it. 1270 టిఎంసిలు సబ్జెక్టు టు కరక్షన్ మేరకు మాత్రమే నీటిని వినియోగించే అవకాశాలు ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్నాయి. ప్రతిపాదించిన, ప్రతిపాదించబోయే ప్రాజెక్టులు కూడా కలిపితేనే 1270 టిఎంసిలు ఉన్నాయనే విషయాన్ని ఇక్కడ మనవిచేస్తున్నాను. అదే విధంగా we will come back very shortly on Irrigation policy. అక్కడ ఏఏ ప్రాజెక్టు ఎంత ఏ ఏ జిల్లాలో ఎంత వున్నదని కూడా వివరిస్తాను. అదే విధంగా గౌరవ సభ్యులు చాడా వెంకటరెడ్డిగారు, నరసింహారెడ్డిగారు అడిగారు, దాంట్లో చెప్పిన వాటికి కొంత సమాధానం వున్నది. ముంపుకు సంబంధించిన విషయంలో ప్రభుత్వం చాలా స్పష్టంగా మానవతా దృక్పధంతో గత అనుభావాలను దృష్టిలో పెట్టుకుని, గతంలో దశాబ్దాలపాటు చెల్లింపులు లేకుండా

(అంతరాయం)

వెనకడుగువేసేది లేదు, నేను కూర్చొవలసిన అవసరం కూడా లేదు. మీరు ఎంత సేపు చెబితే అంత సేపు సమాధానం చెప్పడానికి రెడీగా ఉన్నాను.

మిష్టర్ స్పీకర్: వారు, మీరు, ఇష్టం వున్న ప్రకారం చేయడానికి వీలు లేదు. I will regulate you. I have to regulate you.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య:అధ్యక్షా , ఇక్కడ ఎదో చెప్పేసి, ఎదో తప్పుదారిపట్టిందని చెప్పిపోతే మరి నేను సమాధానం చెప్పుకొనే అవకాశం మీరు ఇవ్వాలి కదా? ఈ ముంపు విషయంలో చేపట్టినాము. ఇక్కడ ఎన్వైరన్‌మెంటు క్లియరెన్సు వున్నదా? ట్రైబుల్ డిపార్టుమెంటు క్లియరెన్సు వున్నదా? అడిగారు. పర్యావరణ విషయంలో న్యాయస్థానానికి వెళ్లి పనులు ఆపించిన ఘనత కొందరిది. అయితే పర్యావరణ శాఖ అనుమతి తీసుకొన్న పిదప పనులు చేపట్టి మేము ముమ్మరం చేస్తావుంటే , ట్రైబుల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటు పర్మిషన్ వుందా? లేకుండా ఆ పర్మిషన్ వుందా? మరో పర్మిషన్ వుందా? ఈ పర్మిషన్‌లు అన్నిటికి కూడా

(అంతరాయం)

మీరు ఏమి అడిగారో నాకు తెలియదు, అది ఏదో రాష్ట్రపతి అనుమతి వుందా? అంటే , రాష్ట్రపతి అనుమతి ఇవ్వవలసిన అవసరం వున్నదో లేదో నేను అధికారులతో పరిశీలించి సమాధానం చెబుతాను. ఇక్కడ ఏది పడితే అది అడిగితే ఎట్లా?

(అంతరాయం)

గిరిజన ప్రాంతం మీద ప్రభుత్వానికి ప్రేమ వున్నది. గిరిజన ప్రాంత వాసుల ముంపు మీద మానవతా దృక్పధంతో దేశంతో అత్యంత మెరుగైన పునరావాస పథకాన్ని ఈ ప్రభుత్వం చేపడుతున్నది. గిరిజనులు, గిరిజనులుగా కాకుండా నాగరికతలో భాగస్వామ్యం కల్గించే విధంగా నాగరిక తకు అందుబాటులో వుండే విధంగా గౌరవప్రధంగా బ్రతకడానికి ఈ ప్రభుత్వం పునరావాస పథకాన్ని ప్రవేశపెట్టింది . అది అమలు చేస్తుంది. ఎవరికి సందేహాలు అవసరం లేదు. అందులో రాజకీయంగా సందేహాలు వుంటే నేను ఎట్లా తీరుస్తాను.

(అంతరాయం)

మిష్టర్ స్పీకర్: మీరు చాలా అడిగారు, వారు సమాధానం చెప్పారు.

(అంతరాయం)

మీరుఅంతా అడిగారు, There is nothing more on this. మీకు ఇంకా అవకాశాలు వుంటాయి. విజయరామారావుగారు kindly take your seats. Let me set the records straight. Minister has replied. Now the issue is closed. If you want further discussion on this .....

(INTERRUPTIONS)

నేను మాట్లాడినప్పుడు చెప్పాను, మీరుఅడిగారు, మంత్రిగారు సమాధానం చెప్పారు. You should listen to me. The issue is closed. If you want you can express your dis-satisfaction.

(టిఆర్ఎస్ సభ్యులు పోడియం వద్దకు వచ్చారు)

అవునండి అందరు మాట్లాడినారు. 8 మందిలో అక్కడ నుంచి నల్గురు మాట్లాడినారు. Why do you come and stand here? What is this? You can register your protest. అవునండీ ఒకసారి మీకు అవకాశం వచ్చినప్పుడు ఒక్కొక్కరు 10 నిమిషాలు మాట్లాడినారు, ఎలా అవుతుంది ఇట్లా ? (ఇం) ఇంకా మిగతా క్వొశ్చన్స్ ఇంపార్టెంటు కాదా? దయచేసి మీరు వెళ్లి కూర్చోండి. I have told you to register your protest if you are not satisfied. లేదు అంటే ఇది మొదటి రోజు ఇంకా చాలా అవకాశాలు వస్తాయి మీరు మాట్లాడడానికి.

(టిఆర్ఎస్ సభ్యులు పోడియం వదలి తమ తమ స్థానాలలో కూర్చొన్నారు)

డా. జి.విజయరామారావు: అధ్యక్షా , సమయం ఇవ్వలేదు.

మిష్టర్ స్పీకర్: గంట మాట్లాడిన తరువాత ఇంకా సమయ ం ఇవ్వలేదు అంటే ఎట్లా?

శ్రీ టి. హరీష్‌రావు: అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారు కృష్ణా డెల్టాకు 80 టిఎంసిలు నీరు తీసుకొని పోతామన్నారు. గోదావరి బేసిన్‌లో తెలంగాణా ప్రాంతంలో 6 జిల్లాలు ఉన్నాయి. నిజామాబాదు, మెదక్, రంగారెడ్డి, అదిలాబాదు, వరంగల్, కరీంమ్‌నగర్, ఖమ్మం . ముఖ్యంగా గోదావరి బేసిన్‌లో మెదక్, రంగారెడ్డి జిల్లాలలో ఈరోజు కనీసం ఒక ఎకరానికి కూడా సాగు నీటికి నోచుకోలేదు. తెలంగాణా ప్రాంతంలోని జిల్లాలకు సాగునీటి సౌకర్యం లేకుండా కృష్ణా డెల్టాటు నీరు తీసుకుపోతామన్నారు. ఈ తెలంగాణా ప్రాంతంలో సాగునీటి సౌకర్యం 17 శాతం వున్నది. జాతీయ, అంతర్జాతీయ జల విధానలు ఏమి చెబుతున్నాయి అంటే ఆ ప్రాంత అవసరాలు తీరిన తరువాతనే ప్రక్కనున్న బేసిన్‌కు తీసుకొనిపోవాలని సూచిస్తున్నాయి. తెలంగాణా ప్రాంతంలో ఒక్క ఎకరానికి కూడా సాగునీటి సౌకర్యం లేని జిల్లాలను ప్రక్కన పెట్టి ఇప్ప టికే 85 శాతం సాగునీటి సౌకర్యం వున్న జిల్లాలకు అంత అర్జంటుగా పోలవరం ప్రాజెక్టు కట్టవలసిన అవసరం వున్నదా? మేము ప్రాజెక్టులకు వ్యతిరేకం కాదు. ముందు తెలంగాణా ప్రాంతంలో మా అవసరాలు తీర్చండి. మా వాటా ఎంత?

(INTERRUPTIONS)

అధ్యక్షా, గోదావరి నదిలో మా తెలంగాణా వాటా ఎంత? రాష్ట్ర పతి అనుమతి అవసరం వుంది అంటే అక్కరలేదు అనే విషయాన్ని కూడా దాటవేస్తున్నారు. వారి దగ్గర సమాధానం లేదా? ఈ రోజు 100 గ్రామాల్లో సభలు నిర్వహించి వాళ్లు గ్రామ సభలో మాకు పోలవరం ప్రాజెక్టు అక్కరలేదు అని తీర్మానం చేసి హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేశారు. గ్రామ సభలు పెట్టవలసిన అవసరం లేదా? గిరిజనుల సంస్కృతిని కాపాడవలసిన అవసరం లేదా? రాజ్యాంగం ప్రకారం గిరిజనుల గ్రామాలు

మునిగిపోయినప్పుడు రాష్ట్రపతిగారి అనుమతి అవసరం, దాని విషయంలో మంత్రిగారు సమాధానం దాటవేశారు.

ఉ.9.50

(అంతరాయం)

MR. SPEAKER: You cannot hold the House to ransom.

శ్రీ టి. హరీష్‌రావు: ఫైనల్‌గా చెప్పేది ఒక్కటే . పోలవరానికి ఆల్టర్‌నేటివ్ ప్రపోజల్ ఉన్నది. టి.ఆర్.ఎస్. పార్టీ పక్షాన మేము చెప్పేది ఒక్కటే. తెలంగాణా ప్రాంత నీటి అవసరాలు తీర్చకుండా ఈ నీటిని కృష్ణా డెల్టాకు తీసుకువెళ్లటానికి వీలులేదు. ముందు ప్రాణహిత, ఎల్లంపల్లి కట్టండి. ఈ ప్రాజెక్ట్‌కు తక్షణమే ఆల్టర్‌నేటివ్ ప్రపోజల్స్ పరిశీలించి ముంపును నివారించటానికి ప్రయత్నించాలి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, ఇప్పుడు అడిగిన ప్రశ్నలు రిపిటీషన్ ప్రశ్నలే. అయినప్పటికీ నేను మరలా సమాధానం చెప్పటానికి సిద్ధంగా ఉన్నాను. ఆరు జిల్లాల్లో గోదావరి పరీవాహక ప్రాంతం, ఇంటర్నేషనల్ ఇరిగేషన్ పాలసీవంటి చాలా విషయాలు సభ దృష్టికి తీసుకువచ్చారు, సంతోషం. నేను ఇంతకుముందు సమాధానం చెబుతూ అఖిలపక్ష సమావేశాలు ఏర్పాటుచేసి చేపడుతున్న, చేపట్టబోయే ప్రాజెక్ట్‌లవారీగా, అదేవిధంగా ఊహకు అందని ప్రాజెక్ట్‌లు కూడా ఆలోచనచేసి అన్ని ప్రాజెక్ట్‌లను కలిపితే subject to correction, 1270 TMCలు మాత్రమే. ఇంకా ఎలొకేటెడ్ వాటర్ మిగిలే ఉందని చెప్పాను. జిల్లాలవారీగా ఏమేరకు గోదావరి జలాలు వస్తున్నాయనేది కూడా స్పష్టంగా అఖిలపక్ష సమావేశంలో చెప్పాను. మరలా సర్క్యులేట్ చేస్తానని చెప్పాను. ఇదేదో 80 టి.ఎం.సి.ల నీరు తరలించుకుపోతున్నారని అంటున్నారు. ఎగువ ప్రాంతాలకు నీరు ఇవ్వటంలేదు అనేది కాదు. నీరు ఎక్కడకు పోతుంది? క్రిందికి పోతుంది, సముద్రంలో కలిసిపోతుంది.

డా. జి. విజయరామారావు: ముందు మా ప్రాజెక్ట్‌లు పూర్తిచేయండి. మా ప్రాజెక్ట్‌లకు నీరు ఇవ్వండి. ఎల్లంపల్లి, ప్రాణహిత పూర్తిచేయండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: దశాబ్దాల కాలంగా నీటిని ఉపయోగించుకోలేని స్థితిలో ఉన్నాము. షెడ్యూల్డ్ ఏరియాలో మార్పులేదు. పర్యావరణశాఖనుండి అనుమతి వచ్చింది. ఆల్టర్‌నేటివ్ ప్రపోజల్స్ ఇప్పటికే క్షుణ్ణంగా పరిశీలించాము. వారి అభ్యంతరం మేరకు, మిగిలిన రాజకీయ పార్టీల అభ్యంతరం మేరకు వేసినటువంటి నిపుణుల కమిటి నుండి కూడా రిపోర్ట్ వచ్చింది. అందులో కూడా ప్రత్యామ్నాయానికి అవకాశం లేదని స్పష్టంగా చెప్పినప్పటికీ మరల మరల దానిగురించి అడిగి మరలా మరలా దాని గురించే చెప్పమంటే చెబుతాను.

డా. జి. విజయరామారావు: గోదావరి బేసిన్‌నుండి కృష్ణా బేసిన్‌కు తీసుకువెళ్లటంపైన సమాధానం చెప్పలేదు. ఎన్నిసార్లు అడిగినప్పటికీ సమాధానం చెప్పటంలేదు.

MR. SPEAKER: It is closed. Now, Q.No.4733, Minister for Horticulture.

## బనగానపల్లిలో మామిడి తోటలు

ప్రశ్న నెం.5(4733)

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి (కోయిలకుంట్ల) – గౌరవనీయులైన వ్యవసాయ, ఉద్యానవనాలశాఖా మంత్రిగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) బనగానపల్లి ప్రాంతం మామిడిపళ్ల తోటలకు ప్రఖ్యాతిగాంచిన విషయం ప్రభుత్వానికి తెలుసా?

ఆ) ఉద్యానవనశాఖ సకాలంలో సహాయం అందించనందున సదరు ప్రాంతంలో ఆ పళ్లతోటలు రోజురోజుకు అంతరించిపోతున్న విషయం, అవి మెట్టభూములుగా మారిపోతున్న విషయం వాస్తవమేనా?

ఇ) పళ్లతోటలు వేయడానికి తగు భూమిని గుర్తించడానికి, పళ్లతోటలను అభివృద్ధిపరచేందుకోసం రైతులకు ఆర్థిక సహాయాన్ని, తదితర ప్రోత్సాహకాలను అందివ్వడంకోసం ఈ ప్రాంతంలో ఒక సమగ్ర సర్వే నిర్వహించడానికి ప్రభుత్వం తీసుకోదలచిన చర్యలేమిటి?

**వ్యవసాయ, ఉద్యానవనాలశాఖా మంత్రి (శ్రీ ఎన్. రఘువీరారెడ్డి):**

అ) అవునండీ.

ఆ) మామిడిచెట్లు (70 సంవత్సరాలకు పైబడి) ముసలి వయస్సుకు చేరుకోవడంవల్ల సుమారు 30 ఎకరాలలోని మామిడి తోటలను తీసివేయడమయినది.

ఇ) యాగంటిపల్లిలోని కృషి విజ్ఞాన్‌కేంద్రం (కెవికె) వారి సహకారంతో ఒక సర్వేను ఇదివరకే నిర్వహించడమయినది. ముసలి చెట్ల స్థానే మొక్కలను వేయడంకోసం సబ్సిడి సమకూర్చే పథకాలక్రింద ఈ ప్రాంతాలలో మామిడిపళ్ల తోటలను అభివృద్ధిపరచేందుకు ఒక సమగ్ర ప్రణాళిక ఉన్నది. క్రొత్త ప్రాంతంలో విస్తరణకు కూడా జాతీయ ఉద్యానవన మిషన్‌క్రింద సహాయాన్ని అందచేయడమవుతుంది.

( ఈ సందర్భంగా టి.ఆర్.ఎస్. పార్టీకి చెందిన శ్రీ టి. హరీష్‌రావు, శ్రీ ఎ. చంద్రశేఖర్, శ్రీ ఎస్. రామలింగారెడ్డి, డా. కె. నగేష్, శ్రీ నాయని నర్సింహారెడ్డి, శ్రీమతి ఎమ్. పద్మా దేవేందర్‌రెడ్డి, శ్రీ ఇ. రాజేందర్ మొదలగువారు స్పీకర్ పోడియంవద్ద వచ్చి ప్లేకార్డ్‌లు ప్రదర్శించసాగారు)

డా. జి. విజయరామారావు: మాకు సమాధానం రాలేదు.

## సభా కార్యక్రమము

MR. SPEAKER: Vijayarama Rao Garu, it is very unfortunate. Will you listen ? You were given mike for 3 times. Harish Rao was given mike for 3 times and Narasimha Reddy was also given an opportunity. ఇన్నిసార్లు మాట్లాడిన తరువాత కూడా మీరు శాటిస్‌ఫై కాకపోతే నిరసన తెలపటానికి కూడా మీకు అవకాశం వచ్చింది. I am sorry. You have not availed even that opportunity.

డా. జి. విజయరామారావు: సమాధానం వచ్చిందా?

MR. SPEAKER: That is the government's reply. There is nothing more on that. If you are not happy, if you are not satisfied, you had the option of registering your protest. Why do you want to stall the House like this? You do not want to discuss anything else ? How will the House function in such a way ? Is this the way ? ఈరోజు సభలో ఏదీ చర్చించటానికి లేదా? ఈనాడు సభలో పవర్‌పైన మాట్లాడాలని అన్నారు. పవర్‌పైన ఇప్పుడు మాట్లాడవలసిన అవసరం లేదా?

డా. జి. విజయరామారావు: దీని తరువాత తీసుకుందాం. సరైన సమాధానం వచ్చిందా? Are you satisfied? స్పీకర్‌గారికి ఆ సమాధానం సంతృప్తికరంగా ఉన్నదా?

MR. SPEAKER: If you are not happy, if you are not satisfied, you have the option of registering your protest. These are the practices which you have to avail. ప్రభుత్వం వారి స్టాండ్ చెప్పటం జరిగింది. Now, you have to go back to your seats.

("పోలవరం ప్రాజెక్టును ఆపాలి", " 8 లక్షలమంది గిరిజనులను నిండా ముంచుతున్న పోలవరం ప్రాజెక్టును ఆపాలి", "గిరిజనులను కాపాడాలి", " ఆదివాసులను కాపాడాలి" అని పోడియంవద్ద ఉన్నటువంటి టి.ఆర్.ఎస్. సభ్యులు ఈ సందర్భంగా నినాదించారు)

మిస్టర్ స్పీకర్: మీరు సభా సమయాన్ని కోల్పోతున్నారు. విషయాలను చర్చించటానికి వేరే మార్గాలు ఉన్నాయి. ఇదే హౌస్‌లో, ఇదే సెషన్‌లో మాట్లాడటానికి అవకాశం ఉన్నది. Vijayarama Rao Garu, please ask your Members to get back to their seats. I request the Members to resume their seats. But, it is not the way. It is not proper. Today is the first day. This is not proper. I am cautioning you. This is not proper. ఈవిధంగా చేస్తే సమస్య పరిష్కారం కాదు, సభా హక్కులు కాపాడబడవు. Today is the first day. గంటసేపు ఒక్క ప్రశ్నపైనే చర్చ జరిగింది. మీరు ఒక గంటసేపు మాట్లాడిన తరువాత ఈ విధంగా ప్రవర్తించటం బాగోలేదు. ఇది క్వశ్చన్ అవర్. ప్రత్యేకంగా ఒక ప్రశ్నపైనే మాట్లాడిన తరువాత కూడా ఈ విధంగా చేయటం సరికాదు. ఇదేమైనా జనరల్ రిప్లైనా? What is this? I once again appeal to all the Members This is a very very irresponsible behaviour. మీపైన కూడా బాధ్యత ఉన్నది. మీరందరూ సహకరించినప్పుడే అన్ని అంశాలు చర్చించబడతాయి. This is not the way.

(అంతరాయం)

MR. SPEAKER: The House is adjourned for 15 minutes.

(Then the House adjourned at 9.56 a.m.)

**(The House reassembled at 10.13 A.M and the Hon'ble Speaker was in the Chair.)**

**(స్పీకర్ పోడియం వద్ద నున్న తెలంగాణా రాష్ట్ర సమితి శాసనసభ్యులు " పోలవరం ఆపాలి - గిరిజనులను కాపాడాలి" అంటూ నినాదాలు చేశారు)**

డా. జి. విజయరామారావుః స్పీకర్ సర్, ఒకసారి మైక్ ఇవ్వండి............

మిస్టర్ స్పీకర్ః విజయరామారావు గారూ, Kindly ask your Members to resume their seats. I am directing you. You tell. You advise your Members. It is not proper. ఈ రోజు ప్రశ్నోత్తరాలు టేకప్ చేస్తున్న మొదటి రోజు. మొదటి రోజున ఒక ప్రశ్నకే రెండు గంటల సమయం తీసుకోవడం It is not good. I am advising you to ask your Members to resume their seats. The matter is closed. ఇంకా మీకు చాలా అవకాశాలు వస్తాయి కదా? దిసీజ్ ఎ స్పెసిఫిక్ క్వశ్చన్. దీనిని జనరలైజ్ చేసి మాట్లాడితే ఎలా? This is not proper. I am sorry. I have given ample opportunity. First ask your Members to resume their seats. Let the Members resume their seats. మీరు మాట్లాడాలంటే first the House should be in order.

SRI G. VIJAYA RAMA RAO: I must respond to you because you have advised me to ask our Members to take their seats.

MR. SPEAKER: I am only asking you to request your Members to resume their seats. మీకు ఇంకా చాలా అవకాశాలు వస్తాయి. You have budget demands. గవర్నర్ గారి అడ్రెస్ మీద చర్చ కూడా వుంటుంది. There are so many opportunities to take up this issue. Kindly resume your seats. This is not proper. You request your Members to resume their seats. Do you want to continue the pandemonium? This is not proper. You ask your Members. I request all the TRS Members to resume their seats.

డా. జి. విజయరామారావుః స్పీకర్ సర్, ఈ అంశాన్ని ఏ నిబంధన క్రింద తీసుకున్నా ప్రభుత్వం స్పష్టమైన సమాధానం ఇవ్వడానికి సిద్ధంగా లేదు కాబట్టి ఇంతకంటే మాకు వేరే మార్గం లేదు.

శ్రీ నాయని నర్సింహా రెడ్డిః మంత్రి గారి సమాధానం రెచ్చగొట్టే విధంగా వుంది సార్.

MR. SPEAKER: Because you said that you are not satisfied with the reply I have given you opportunity to register your protest. మీరు మీ ప్రొటెస్ట్ తెలపడానికి అవకాశం కూడా ఇచ్చాను. You have not used that. Do you want to stall the House?

డా.జి.విజయరామారావుః సార్, ఈ అంశాన్ని ఏ నిబంధన క్రింద లేవనెత్తినా ప్రభుత్వం సమాధానం చెప్పకుండా దాటవేసే ధోరణి అవలంబిస్తున్నది కాబట్టి మాకు వేరే మార్గం లేదు. ప్రభుత్వం స్పష్టమైన జవాబుతో రానంతవరకు మా వైఖరి ఇలాగే వుంటుంది.

( స్పీకర్ పోడియం వద్ద వున్న తె రా స శాసనసభ్యులు "పోలవరం ఆపాలి- గిరిజనులను కాపాడాలి" అంటూ నినాదాలు చేస్తూనే వున్నారు )

MR. SPEAKER: You cannot continue like this.

MR. SPEAKER: I am sorry. This situation cannot be allowed like this. I request all the Members to resume their seats.

MR. SPEAKER: Minister for Legislative Affairs.

శ్రీ కె. రోశయ్యః అధ్యక్షా, నేను గౌరవనీయులు విజయరామారావు గారికి, మిగిలిన స్నేహితులకు మనవి చేస్తున్నది ఏమంటే ఈ శాసన సభలో వారు సమస్యను లేవనెత్తే ప్రయత్నం చాలా గట్టిగా చేశారు. ప్రజల దృష్టిని కూడా ఆకర్షించారు. నిన్న, మొన్న టి నుంచి కూడా దీని గురించి మాట్లాడుతున్నారు. ప్రభుత్వం తన ఆలోచన ఏమిటన్నది విష్పష్టంగా మంత్రి గారిస్టేట్మెంట్‌లో వివరించడం జరిగింది. దానిపై వారు శాటిస్ఫై కాలేదు. స్పీకర్ గారి అనుమతితో మరొక పద్ధతిలోనో, మరొక సందర్భంలోనో దాని గురించి లేవనెత్తే సంపూర్ణ హక్కు వారికి వుంది. పోలవరం ఆపాలని పది మంది అంటూంటే కట్టాలని 50 మంది అరుస్తూంటే........శాసనసభలో ఏ నిర్ణయం చేసినా మెజారిటీ ప్రకారంగా చేస్తామా........? లేకపోతే కొద్దిమంది ఇది మాకు నచ్చలేదు కాబట్టి మాకు అంగీకారం లేదనే మాట చెపితే ఆ మాట ప్రకారం చేస్తామా?......... అందువల్ల నేను మనవి చేసేదేమంటే వారు వారి ప్రొటెస్ట్‌ను చాలా ఎఫెక్టివ్‌గా ప్రొజెక్ట్ చేయడం జరిగింది కాబట్టి అంతటితో ఆగి శాసన సభలో మిగిలిన కార్యక్రమాలు తీసుకోవడానికి సహకరించండి. తప్పనిసరిగా తెలంగాణా ప్రాంత ప్రయోజనాలకు సంబంధించినంతవరకు శ్రీ లక్ష్మయ్య గారు తెలంగాణావాసే కాబట్టి ఆయన చాలా వివరంగా స్టేట్‌మెంట్ ఇచ్చారు. వారు పోతిరెడ్డిపాడు గురించి అడిగితే మిగిలిన వాటి గురించి కూడా ఆయన ప్రస్తావన చేశారు. ప్రభుత్వ ఉద్దేశం ఏమంటే తెలంగాణా ప్రాంతానికి కేటాయించిన నిధులకు సంబంధించిన వివరాలనుఏదో సందర్భంలో ఇవ్వడానికి ప్రభుత్వం తయారుగా వుంది. ఈ 21 మాసాల కాలంలో తెలంగాణా ప్రాంతంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలేమిటి? వాటికి ఎంత వ్యయం అయింది? ఆంధ్ర ప్రాంతంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలేమిటి, వాటికి అయిన వ్యయం ఎంత? అలాగే రాయలసీమ ప్రాంతంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, వాటికి అయిన వ్యయం ఎంత? ఈ వివరాలన్నీ శాసన సభలో ప్రకటించడానికి, శాసనసభ్యులకు సమాచారం ఇవ్వడానికి ప్రభుత్వం ఎంతమాత్రం సందేహించడం లేదు. ఇవ్వకూడదన్న ఆలోచన కూడా ప్రభుత్వానికి లేదు.

ఉ.10.20

అన్నీ ఇస్తాం . మీరు ఈ ఇష్యూను రెయిజ్ చేశారు. ఏ ఇష్యూ అయినా మనకున్నటువంటి నియమ నిబంధనల ప్రకారం రెయిజ్ చేయడం, సభా దృష్టిని ఆకర్షించడం అంగీకారమే. అది ప్రజాస్వామ్యబద్ధంగా ఉంటుంది కూడా . కాని మేము

చెప్పినట్లుగానే సభ నడవాలని కోరుకోవడం ఏమాత్రం సమంజసం కాదు. అటువంటి ఆలోచన మార్చుకుంటే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

MR. SPEAKER: From the Government side an appeal has been made. The whole subject has been adequately discussed. If you want to have anything more you have other opportunity. Only on what the Government has said and not on the subject. The Government has also made an appeal.

డా. జి. విజయరామారావు : స్పీకర్ సార్, గౌరవనీయులు పెద్దలు రోశయ్యగారికి చాలా అనుభవం ఉంది. వారి అభిప్రాయాన్ని చాలా స్పష్టంగా చెప్పారు. ఈ సభలో వారికి మందబలం ఉంది కాబట్టి, ఈ సభలో వారికి మెజారిటీ సభ్యులున్నారు కాబట్టి దాని ఆధారంగా నిర్ణయాలు చేస్తామంటున్నారు. సభలో తెలంగాణా నుంచి మెజారిటీ సభ్యులు లేరు, ఆ కొద్దిమంది నిర్ణయాన్ని పట్టించుకోము, మీకు నీళ్ల ఇవ్వం, గోదావరి బేసిన్‌ను తరలిస్తామని నిర్ణయిస్తే, మేము మాత్రం ఈ సభను నడవనియ్యం.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, గౌరవ సభ్యులు విజయరామారావుగారికి ఒక విషయాన్ని తెలియజేస్తున్నాను. ఈ సభలో మాట్లాడేటపుడు ఆచితూచి మాట్లాడితే బాగుంటుంది. ప్రజాస్వామ్యంలో సంఖ్యా బలాన్ని బట్టే ప్రభుత్వాలు ఏర్పడుతాయి. ఆ సంఖ్యా బలాన్ని మందబలం అని చెప్పడం భావ్యం కాదు. గతంలో గాని, రేపు గాని ఎప్పుడైనా సరే సంఖ్యా బలాన్ని బట్టే ప్రభుత్వాలు ఏర్పడుతాయి . అలాగాకుండా ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా, సంఖ్యలతో సంబంధం లేకుండా మేము రాజ్యమేలాలంటే అది ప్రజాస్వామ్యబద్ధం కాదు. మీరు దాన్ని అంగీకరించి తీరాలి. మాకు సంఖ్యా బలం ఉంది కాబట్టే ప్రభుత్వాన్ని నడుపుతున్నాం . దయచేసి మీరు ఈ విషయాన్ని గమనించి మాట్లాడితే సబబుగా ఉంటుందని సూచిస్తున్నాను.

డా. జి. విజయరామారావు : సార్, తెలంగాణాలో అన్ని పార్టీలకు సంబంధించి 107 మంది సభ్యులు మాత్రమే ఉన్నారు. కాబట్టి ఎన్నడూ కూడా మాకు సంఖ్యా బలం రాదు.

MR. SPEAKER: I request all the TRS Members to resume their seats. Please resume your seats. The House cannot continue in this way. Vijayarama Rao garu, I am appealing once again. You have opportunities to discuss the issue again. I am appealing once again. You request your Members to take their seats. ఈ విధంగా క్వశ్చన్ అవర్‌లో పట్టుబట్టడం బాగుండదు. I am appealing once again to the Members to resume their seats. Let us start the agenda. మీకు మళ్లీ అవకాశం వస్తుంది, అప్పుడు మీ అభిప్రాయం చెప్పవచ్చు . మొదటి రోజే మొదటి క్వశ్చన్ అవర్‌లోనే ఈ విధంగా చేయడం మంచిది కాదు. మీరు సబ్జెక్ట్ డీవియేట్ అవుతున్నారు. I cannot allow this kind of debate to continue. First the House has to come to order. I request all the TRS Members to resume their seats.

డా. జి. విజయరామారావు : సార్, మాకు సంఖ్యా బలం లేదు. ఇక్కడ సంఖ్యా బలాన్నే నిర్దేశంగా తీసుకుని గోదావరి జలాలను తరలిస్తామంటే మేము ఒప్పుకోము.

MR. SPEAKER: I request the Members to resume their seats. You have to ensure that the House should be in order. I cannot allow any type of discussion. I request the Members at the Podium to go back to their seats. ప్రశ్నోత్తరాల సమయంలో కేవలం ఒక్క ప్రశ్న మీదే రెండేసి గంటల చొప్పున డిస్కస్ చేయడమేమిటి? Viajaya Rama Rao garu, I am sorry. You have been given enough opportunities. The subject has been discussed in the Question-Hour. Beyond this the Chair cannot help. This is not proper. I am sorry. I am appealing to all the Members near the Podium to go back to their seats. The House has to continue.ప్రొద్దున్నే మీరు ఈ ఇష్యూ గురించి అడిగారు. హౌస్ ఆర్డర్‌లో లేకుండా చర్చించడం మంచిది కాదు. సభా నిర్వహ

ణలో మీకు కూడా బాధ్యత వుంది. It is the responsibility of every one to co-operate with the Chair. You cannot expect the Chair to put the House in order. Every Member has to co-operate. Otherwise, it will not be possible. All the issues have to be taken up. I request the Members to resume their seats. All the issues will be taken up in the allocated time. Beyond this I cannot say anything. I am sorry. I am appealing to all the Members to kindly resume their seats.

డా. జి. విజయరామారావు : సార్, రోశయ్యగారు నాగురించి వ్యాఖ్యానించారు. నన్ను చెప్పనీయండి. లెట్ మి రెస్పాండ్. వారు పెద్దలు, వారికి అపారమైన అనుభవం ఉంది. వారంటే నాకు చాలా గౌరవం ఉంది. సార్, సంఖ్యా బలమే ప్రధాన మైతే, గోదావరీ నదీ జలాలను తరలిస్తామంటే..........

MR. SPEAKER: I am sorry. It is not proper. It will not be allowed to go on record. Vijaya Rama Rao garu, you are responsible floor leader. మీరు ఈవిధంగా వ్యవహరించడం బాగోలేదు. దయచేసి వెళ్లి కూర్చోండి. You have to share some responsibility. This is not proper. This is not done.

(ఈ దశలో పోడియం వద్ద ఉన్న టిఆర్ఎస్ సభ్యులు – పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వెంటనే ఆపాలి అంటూ పదేపదే నినాదాలు చేశారు. అదే సమయంలో ట్రెజరీ బెంచెస్ నుండి – కావాలి కావాలి పోలవరం ప్రాజెక్టు అని నినాదాలు చేశారు. )

MR. SPEAKER: I am appealing to all the Members to kindly go back to their seats. This is not proper. I request the Members to go back to their seats. It is only an appeal. It is a question of parliamentary practice. I request the Members. I am appealing once again to all the Members near the Podium to go back to their seats.

The House is adjourned for ten more minutes.

**(The House then adjourned at 10.28 A.M)**

(The House re-assembled at 11.23 a.m. with Hon'ble the Speaker in the Chair)

/టిఆర్ఎస్ సభ్యులు పోడియం దగ్గరకు వచ్చి పోలవరం ఆపాలి, పోలవరం ఆపాలి అనే నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు./

MR.SPEAKER: Rest of the questions are deemed to have been answered. (అనుబంధము -1) All the papers are deemed to have been laid and placed on the Table of the House.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

1. A copy of the Andhra Pradesh Fire Service (Amendment) Ordinance, 2006 (A.P. Ordinance No.3 of 2006), as required under Clause 2(a) of Article 213 of the Constitution of India,

2. A copy of the Andhra Pradesh Rural Electric Cooperative Societies (Temporary Provisions) (Amendment) Ordinance, 2006 (A.P. Ordinance No.1 of 2006), as required under Clause 2(a) of Article 213 of the Constitution of India, and

3. A copy of the Andhra Pradesh Mutually Aided Cooperative Societies (Amendment) Ordinance, 2006 (A.P. Ordinance No.2 of 2006), as required under Clause 2(a) of Article 213 of the Constitution of India,

## సభా సమక్షంలో పెట్టిన పత్రము

A copy of the report on the decisions of the Business Advisory Committee, taken at its meeting held on 14th February, 2006.

## ప్రకటన
## ప్యానల్ స్పీకర్ల గురించి

MR.SPEAKER: I am to announcement to the House that I have nominated the following Members to be on the Panel of Chairmen for the Sixth Session:

Sri U. Purushotham Reddy,
Sri B. Vedavyas,
Dr. G. Kuthuhalamma,
Sri Nadendla Manohar,
Sri D.Narendra Kumar and
Sri A. Govinda Naik

I have to acquaint the House that on 14th February, 2006, the Governor was pleased to address the Members of this House and a true copy of the Address has been laid on the Table of the House.

I am to announce that amendments to the Motion of Thanks to the Address by the Governor will be received by the Secretary to State Legislature up to 12.00 noon on 17th February, 2006.

Now Motion of Thanks on the Address by the Governor. Dr. Chinna Reddy Garu.

/టిఆర్ఎస్ సభ్యులు పోడియం దగ్గర నిలబడి గిరిజనులను కాపాడాలి, ఆదివాసులను రక్షించాలి, పోలవరం ప్రాజెక్టును ఆపాలి అనే నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు./

MR.SPEAKER: I am appealing to the Members to resume their seats.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, తమరి ద్వారా మనవి చేసేది ఏమిటంటే ఇది చాలా సున్నితమైన సమస్య. గిరిజనులకు సంబంధించి రాజ్యాంగ హక్కులు హరించిపోతున్న సమస్య. దీని గురించి ప్రభుత్వం నుండి స్పష్టత రావాలి. దాని వల్ల గవర్నర్ అడ్రస్‌కు సంబంధించి ధన్యవాదాలు తెలపడానికి , అనేక సమస్యలను ప్రస్తావించలేకపోతున్నాము. ప్రభుత్వం స్పష్టమైన ఒక ప్రత్యామ్నాయ ఆలోచనతో ఒక మాట చెప్పమనండి. ఆ విధంగా చెప్పకుండా ఉంటే ఎలా?......

MR.SPEAKER: The issue is very clear. నేను రిపీటెడ్‌గా హౌస్‌లో చెప్పాను. ఇది స్పెసిఫిక్ ప్రశ్న. దీనిపై ప్రభుత్వం సమాధానం ఇవ్వడం జరిగింది. వారు నిరసన తెలపడానికి అవకాశం ఇచ్చాము. ఆ తరువాత ఈ రోజు మొదటి రోజు. గవర్నర్ ప్రసంగంపై బడ్జెట్‌లో కాని డిమాండ్స్‌లో కాని లేదా ఇదే అంశాన్ని చర్చించడానికి 304 కాని అనేక మార్గాలు, అనేక అవకాశాలు ఉన్నాయి. Repeatedly an appeal has been made. In spite of that unfortunately the same pandemonium continues. I cannot allow the House to be in a state of pandemonium for too long. Hence I request Sri Chinna Reddy Garu to move the motion.

/టిఆర్ఎస్ సభ్యులు పోడియం దగ్గర నిలబడి పోలవరం ఆపాలి, పోలవరం ఆపాలి అనే నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు./

డా.జి.చిన్నారెడ్డి (వనపర్తి)ః అధ్యక్షా పన్నెండవ ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆరవ సమావేశానికి సంబంధించి గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుటకు హాజరైన సభ్యులు ప్రగాఢ కృతజ్ఞతా బద్ధులై ఉన్నారని, గవర్నర్‌గారికి అభినందన పత్రమును తమరి ద్వారా సమర్పించగోరుతున్నాను.

MR.SPEAKER: The House is adjourned to meet again at 8.30 a.m. tomorrow, the 17th February, 2006.

(The House adjourned at 11.28 a.m. to meet again at 8.30 a.m. on Friday, the 17th February, 2006)